ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

బాపట్ల జిల్లా వార్తలు

5

సోమవారం 3 జూన్ 2024





కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళసింగ్, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎస్పీ వకుల్ జిందాల్ తదితరులు.

ఓట్ల లెక్కింపునకు.. సన్నద్ధం

- బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాట్లు పూర్తి
- రేపు ఉదయం 8 గంటల నుంచి లెక్కింపు ప్రారంభం
- తొలి ఫలితం బాపట్ల.. తుది అద్దంకి, పర్చూరు నియోజకవర్గాలు
- కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచల భద్రత
- నేటి సాయంత్రం నుంచి పోలీసుల వలయంలో బాపట్ల.. ఆంక్షలు అమలు
- అభ్యర్థుల ఇళ్ల దగ్గర, పార్టీ కార్యాలయాల వద్ద పోలీసుల మోహరింపు



కౌంటింగ్ కేంద్రాల్లో పర్యటిస్తున్న కలెక్టర్, ఎస్పీ



కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లే దారిలో బారికేడ్లు

అభ్యర్థుల భవితవ్యం దాగి ఉన్న ఈవీఎంలు మంగళవారం తెరుచుకోనున్నాయి. గెలుపోటములపై అభ్యర్థుల్లో టెన్షన్ ఉండగా.. ఓటర్లలో ఉత్కంఠ నెలకొంది. ఎన్నికల అంకంలో చివరి ఘట్టమైన ఓట్ల లెక్కింపునకు గడువు సమీపిస్తోంది. ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అభ్యర్థుల జాతకాలు తేల్చే ఓట్ల లెక్కింపునకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. లెక్కింపు సమయంలో అప్రమత్తంగా ఉంటూ డేగ కళ్లతో పరిశీలిస్తూ వేగంగా లెక్కలు వేసే ఏజెంట్లను ఆయా అభ్యర్థులు ఎంపిక చేసుకుని వారికి శిక్షణ ఇచ్చి పక్కాగా సిద్ధం చేసుకున్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లతో ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంది. జిల్లాలో 144 సెక్షన్ అమలుతో పాటు కఠినమైన ఆంక్షలతో ఘర్షణలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తమ య్యారు. మద్యం విక్రయాలతో పాటు బాణసంచా అమ్మకాలను నిషేధించారు. లెక్కింపు కేంద్రాల పరిసరాల్లో ఇతరుల ప్రవేశం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. పైగా కౌంటింగ్ కేంద్రం నుంచి 2 కిలోమీటర్ల వరకు రెడ్‌జోన్‌గా ప్రకటించారు.

బాపట్ల/ బాపట్ల, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన కౌంటింగ్ ఘట్టం మంగళవారం ఉదయం 8 గంటలకు మొదలుకానుంది. మే 13న పోలింగ్ ముగిసిన దగ్గర నుంచి ఫలితాల కోసం ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసిన క్షణాలకు మరో 24 గంటల్లో తెరపడనుంది. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వేదికగా ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. జిల్లాలోని ఆరు అసెంబ్లీ స్థానాలతో పాటు, బాపట్ల లోక్‌సభ స్థానం ఓట్ల గణనను కూడా ఇక్కడే చేపట్టనున్నారు. ఇప్పటికే కౌంటింగ్‌కు కావాల్సిన వసతులన్నీ సమకూర్చారు. సిబ్బందికి శిక్షణ తరగతులను దశలవారీగా నిర్వహించి ఎలాంటి అవకతవకలకు ఆస్కారమివ్వకుండా ప్రక్రియ పూర్తి చేయాలనే ఆదేశాలను ఇచ్చారు.

లెక్కింపునకు వెయ్యి మందికిపైగానే..

ఓట్ల లెక్కింపు కోసం పోస్టల్ బ్యాలెట్లకు, ఈవీఎంలకు సిబ్బందిని నియమించారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం అదనపు ఏఆర్వో, సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు విధులు నిర్వహించనున్నారు. వీరి సంఖ్య మొత్తం 300గా ఉండనుంది. ఇక ఈవీఎంల విషయానికొస్తే సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లుగా మొత్తం 700 మంది వరకు కౌంటింగ్ ప్రక్రియలో భాగస్వామ్యం కానున్నారు. 2,600 మంది పోలీసు సిబ్బంది శాంతిభద్రతలను పర్యవేక్షించనున్నారు. అదనంగా కేంద్ర బలగాలు, మొబైల్ పార్టీలు కూడా డేగ కళ్లతో పరిశీలించనున్నాయి.

తొలుత పోస్టల్ బ్యాలెట్ ఓట్లు..

ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు మొదలు కానుంది.

8:30కు ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓట్ల గణన ప్రారంభం కానుంది. అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాలకు వేర్వేరుగా ఓట్ల లెక్కింపును చేపడతారు. 202 పోలింగ్ స్టేషన్లకు గాను 15 రౌండ్ల ఓట్ల లెక్కింపుతో తొలి ఫలితంగా బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గం వెల్లడి కానుంది. 16 రౌండ్లతో చీరాల, 17 రౌండ్లలో వేమూరు, 19 రౌండ్లు రేపల్లె, పర్చూరు, అద్దంకిలో 22 రౌండ్లతో ఓట్ల లెక్కింపు జరగనుంది. చివరి ఫలితంగా అద్దంకి, పర్చూరు నియోజకవర్గాలు రానున్నాయి

పోలీసు వలయంలో బాపట్ల..

బాపట్ల పట్టణం మొత్తాన్ని పోలీసులు సోమవారం సాయంత్రం నుంచే తమ ఆధీనంలోకి తీసుకోనున్నారు. బాపట్ల, చీరాలలో కూడా అదనపు పోలీసు బలగాలు మోహరించారు. బాపట్లతో పాటు చీరాలలో కూడా పోలీసు ఆంక్షలు అమలులో ఉండను న్నాయి. బాపట్లతో పాటు చీరాలలో కూడా కౌంటింగ్ రోజు ఎలాం టి దుకాణాలు తెరవకూడదని, అత్యవసర సర్వీసులు మినహా మిగిలిన వేటికీ అనుమతి లేదని, ఈ ఆదేశాలను తప్పక పాటిం చాలని పోలీసు శాఖ సూచించింది. ప్రధాన రాజకీయపార్టీల అభ్య ర్థుల ఇళ్ల దగ్గర ఇప్పటికే పోలీసు భద్రత కల్పించారు. పార్టీ కార్యాలయాల వద్ద బలగాలను మోహరించారు. సోమవారం సాయంత్రం మొదలు కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు జిల్లాలో 144 సెక్షన్ అమల్లో ఉండనుంది. అభ్యర్థులు, ఏజెంట్లతో పాటు పాస్‌లున్న వారికి మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోనికి అనుమతి ఉందని, పార్టీల శ్రేణులెవ్వరూ బాపట్లకు రావద్దని, విజయోత్సవ ర్యాలీలు కూడా నిషిద్ధమని ఇప్పటికే పోలీసు శాఖ స్పష్టమైన ఆదేశాలిచ్చింది. పట్టణంలోకి ప్రవేశించే సమయంలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నామని సహేతుక కారణం లేకుండా పట్టణంలోకి అనుమతించబోమని పోలీసులు తెలిపారు. ఆంక్షలను ధిక్కరిస్తే కఠిన చర్యలుంటాయని పోలీసు శాఖ హెచ్చరించింది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

సెల్‌ఫోన్‌తో పాటు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కౌంటింగ్ హాల్లోకి అనుమతించరు. ప్రతిఒక్కరు తప్పనిసరిగా గుర్తింపు కార్డుతో రావాల్సి ఉంటుంది. ఆయా పార్టీల ఏజెంట్లు ఉదయం 7 గంటలకే కౌంటింగ్ కేంద్రం వద్దకు చేరుకోవాలి. ప్రతి గదిలో సీసీ కెమెరాలు ఉంటాయి. ఈవీఎంలను తీసుకువచ్చిన దగ్గర నుంచి లెక్కింపు పూర్తయ్యే వరకు వీడియో రికార్డింగ్ కూడా చేయనున్నారు.

బాపట్లకు చేరిన పార్టీల శ్రేణులు

బాపట్లలో కౌంటింగ్ జరుగుతున్నందున జిల్లాలోని ఆయా నియోజకవర్గాల నుంచి పెద్దసంఖ్యలో పార్టీల శ్రేణులు జిల్లా కేంద్రం బాట పట్టే అవకాశం ఉంది. అనుమతిలేని వారెవరూ బయట ప్రాంతాల నుంచి బాపట్లకు రావద్దని పోలీసులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. కానీ ఇప్పటికే పెద్ద సంఖ్యలో పార్టీల శ్రేణులు శివారులోని రిసార్టులు, లాడ్జీల్లో మకాం వేశారని సమాచారం. పోలీసులు వాటిని కూడా జల్లెడ పడుతున్నప్పటికీ సోమవారం రాత్రికి గణనీయ సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది. దాదాపు 8,000 మంది వరకు బాపట్లలో కౌంటింగ్ రోజైన మంగళవారం బాపట్లలో మకాం వేయనున్నారని సమాచారం. ఉదయం 11 గంటలకల్లా ఏ పార్టీది గెలుపు అనే ట్రెండ్‌పై శ్రేణులు ఓ అంచనాకు వస్తాయని, అప్పుడు వారిని నిలువరించడం పోలీసులకు సవాల్‌గా మరే అవకాశం ఉందని తెలుస్తోంది.

లెక్కింపు కేంద్రాల వద్ద పటిష్ట భద్రత : ఎన్నికల సాధారణ పరిశీలకులు

ఓట్లలెక్కింపు కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత కల్పించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళసింగ్ తెలిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖాజాన్‌సింగ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ సి. హెచ్.శ్రీధర్‌లు ఆదివారం బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్‌రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద ఏర్పాటు చేసిన సీసీకెమెరాల నిఘా, కేంద్ర బలగాల బందోబస్తు పరిశీలించారు. ఓట్లలెక్కింపు ప్రక్రియ ముగిసేవరకు నిఘా నిరంతరం కొనసాగాలన్నారు. లెక్కింపు కేంద్రాలకు వెళ్ళేమార్గాల వద్ద దిక్సూచి బోర్డులను, అదనంగా మరికొన్ని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కేంద్రాలలో వీడియోగ్రఫి తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఆర్వోలు చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ పరిశీలకులు సీఏ అమీర్, అభిషేక్ దూబే, డాక్టర్ కవిత యోగప్పనవ్, ఏఎస్పీ విఠలేశ్వరరావు, డీఆర్వో సత్తిబాబు, ఆర్వోలు, ఏఆర్వోలు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించాలి : ఎస్పీ వకుల్‌జిందాల్

కౌంటింగ్ కేంద్రాల్లోకి ప్రవేశించే ప్రతిఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఎస్పీ వకుల్‌జిందాల్ ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద, పరిసరప్రాంతాలలో విధులు నిర్వహించే పోలీసు అధికారులతో ఆదివారం ఎస్పీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటాయించిన ప్రదేశాల్లోనే వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. పోలీసు అధికారులు,సిబ్బంది ప్రతిఒక్కరు సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు.



కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.రంజిత్‌బాషా

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. నిబంధనలు మీరి ప్రవర్తించిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కౌంటింగ్ ఏర్పాట్లు మొత్తం పూర్తి చేశామని, బారీకేడింగ్, క్యూలైన్‌లు, క్లాక్‌రూమ్‌లు ఏర్పాటు, కంట్రోల్‌రూమ్ ఏర్పాటు పూర్తి అయ్యాయన్నారు. కౌంటింగ్ సెంటర్‌కు 200 మీటర్లు బయటకు వాహనాలు తనిఖీ చేసి పంపాలన్నారు. 100 మీటర్లు బయట అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బందిని క్షుణ్ణంగా తనిఖీ చేసి వారి గుర్తింపుకార్డులు పరిశీలించి లోనికి పంపాలన్నారు. పార్కింగ్ ప్రదేశాల్లో ఉండే వాహనాలలో డ్రైవర్లు మాత్రమే ఉండాలన్నారు. 3వ తేది సాయంత్రం నుంచి బాపట్ల జిల్లాలో దుకాణాలు, హోటళ్ళు, రెస్టారెంట్‌లు, ఇతర వ్యాపారసముదాయాలు తెరవరాదన్నారు. లాడ్జీలు, రిసార్ట్స్, హోటళ్ళు, ఇతరప్రాంతాల్లో ఎవరూ బస చేయడానికి అనుమతిలేదన్నారు. కౌంటింగ్ కేంద్రాల పరిసరప్రాంతాల్లో 450 మంది పోలీసు అధికారులు బందోబస్తు నిర్వహిస్తారన్నారు. 95 పికెట్‌లను, 43 మొబైల్‌పెట్రోలింగ్ బృందాలు, 32 క్విక్ రియాక్షన్ టీమ్‌లు, 6 స్ట్రయికింగ్ పార్టీలు, 9 స్పెషల్ స్ట్రయికింగ్ పార్టీలు ఏర్పాటు చేశామన్నారు.

వాహనాల దారిమళ్లింపు

ఓట్ల లెక్కింపు జరిగే బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల మార్గంలో సోమవారం సాయంత్రం నుంచి కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యే వారకు వాహనాలను దారి మళ్లిస్తున్నట్లు బాపట్ల డీఎస్పీ మురళీకృష్ణ ఆదివారం తెలిపారు. వాహనాలు దారి మళ్ళింపుతో పాటు బాపట్లలో ట్రాఫిక్ నిబంధనలు అమల్లో ఉంటాయన్నారు. చీరాల వైపు నుంచి బాపట్ల వచ్చే వాహనాలు ఎన్‌హెచ్-216 మీదగా సూర్యలంక రోడ్డులో నుంచి బాపట్లలోకి రావలెను. కర్లపాలెం నుంచి చీరాల వైపు వెళ్లే వాహనాలు ఎన్‌హెచ్-216 మీదగా వెళ్లాలి. గుంటూరు వైపు నుంచి చీరాల వైపు వెళ్లే వాహనాలు చీలు రోడ్డు నుంచి మార్కెట్ యార్డు మీదగా ఎన్‌హెచ్-216 హైవే, గడియారం స్తంభం మీదగా సూర్యలంక బీచ్ రోడ్డు వైపు వెళ్లి ఎన్‌హైచ్-216 మీదగా వెళ్లాలి.

పారదర్శకంగా ఓట్లలెక్కింపు: కలెక్టర్

ఓట్లలెక్కింపు ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వం, అప్రమత్తత ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్‌బాషా తెలిపారు. కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లకు ఆదివారం బాపట్ల వ్యవసాయ కళాశాలలోని డాక్టర్ బీవీ.నాథ్ ఆడిటోరియంలో శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జేసీ శ్రీధర్ అవగాహన కల్పిస్తూ శిక్షణ ఇచ్చారు. ఈసీఐ మార్గదర్శకాల ప్రకారం నిర్దేశించిన సమయానికి ఓట్లలెక్కింపు ప్రక్రియ ప్రారంభించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని రంజిత్‌బాషా ఆదేశించారు. విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది వారివారి పరిధిని గుర్తుంచుకోవాలన్నారు. ఏసమస్య వచ్చిన తక్షణమే ఆర్వోలను సంప్రదించాలన్నారు. ఈవీఎం కంట్రోల్ యూనిట్, పోస్టల్‌బ్యాలెట్ లెక్కింపులో సమయపాలన పాటించాలన్నారు. కళాశాల వద్ద 100మీటర్ల పరిధిలో వాహనాలకు అనుమతిలేనందున అధికారులు, సిబ్బంది ముందస్తుగా అక్కడకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఆర్వో సత్తిబాబు, ఆర్వోలు, నోడల్ ఆఫీసర్ రమణ, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



బాపట్లలో వాహనాల తనిఖీలు

గుండ్లకమ్మలో ఇష్టారాజ్యం

బ్రిడ్జికి ఇరువైపులా ఇసుక తవ్వకం ● వరద వస్తే పొంచి ఉన్న ప్రమాదం

అద్దంకి, జూన్ 2: వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గుండ్లకమ్మ నదిలో ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు జరిగాయి. అద్దంకి ప్రాంతంలో నదిలో అధికారికంగా రీచ్ లేకపోయినా అడ్డగోలుగా ఇసుక తవ్వకాలు జరిపారు. ఇతర ప్రాంతాలకు కూడా ఇసుక ఎగుమతులు చేపట్టారు. అద్దంకి - దర్శి రోడ్డులో అద్దంకి పట్టణానికి సమీపంలో నదిపై బ్రిడ్జికి రెండు వైపులా కూడా ఇసుక తవ్వకాలు జరిగాయి. బ్రిడ్జికి సంబంధించి కొన్ని ఖానాలు కుంగగా గతంలో సుమారు ఏడాది పాటు రాకపోకలు నిలిపి వేసి తాత్కాలిక మరమ్మతులు చేసి రాకపోకలు పునరుద్ధరించారు. అయితే గత ఏడాదిగా ఇసుక అక్రమ రవాణాదారులు, అనధికారిక ఇసుక సీనరేజీ వసూలు దారులు మరింత బరి తెగించి బ్రిడ్జికి రెండు వైపులా ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు చేశారు. అధికారులు కూడా కనీసం అటు వైపు కన్నెత్తి కూడా చూడలేదు. తీరా ఇప్పుడు తేరుకున్న అధికారులు పరిశీలించి ఇసుక తవ్వకాలు నిలిపి వేశారు. అయితే ఇప్పటికే తవ్వకాలతో బ్రిడ్జికి రెండు వైపులా పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. నదికి వరద వస్తే బ్రిడ్జి ఖానాల వద్ద కోతకు గురయ్యే అవకాశం ఉంది. శిథిలావస్థకు చేరి అంతంత మాత్రంగా ఉన్న బ్రిడ్జి మరింత ప్రమాదపు అంచుకు చేరే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టి బ్రిడ్జికి రెండు వైపులా ఏర్పడ్డ గోతులను పూడ్చి కోతకు గురికాకుండా కొంత మేర అయినా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అలా కాకుండా నిర్లక్ష్యంగా వదిలేస్తే పెనుప్రమాదమే సంభవించే అవకాశం ఉంది. ప్రత్యామ్నాయ మార్గం లేకపోవడంతో రాకపోకలు పూర్తిగా నిలిచే అవకాశం ఉంది.



గుండ్లకమ్మలో బ్రిడ్జికి ఎగువ జరిగిన ఇసుక తవ్వకాలు

ఐదేళ్లుగా.. బోరు బోరే..



- జలకళను నీరుగార్చిన ప్రభుత్వం
- 4,800 దరఖాస్తులకు ఒక్క బోరు లేదు
- రైతులను నిలువునా వంచించినా పాలకులు

బాపట్ల, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): జలకళ పథకం ద్వారా పొలాల్లో బోర్లు తవ్వించి చిన్న, సన్నకారు రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం చెప్పిన మాటలు నీటిమీద రాతలుగానే మిగిలిపోయాయి. ఐదేళ్ల పాలనలో పథకానికి వచ్చిన దరఖాస్తులు జిల్లావ్యాప్తంగా వేలల్లో ఉంటే ఒక్కరంటే ఒక్కరైతుకు కూడా లబ్ధి చేకూర్చని ప్రభుత్వంగా వైసీపీ ఘనత కెక్కింది. జిల్లాలో జలకళ పథకం ద్వారా బోర్లు తవ్వించుకోవడానికి 4,800 వరకు దరఖాస్తులు రైతుల నుంచి వచ్చాయి. వీటిలో నిబంధనల పేరిట వడపోతల అనంతరం లబ్ధిదారుల సంఖ్య 1900గా తేల్చారు. కనీసం వీరికైనా బోర్లు తవ్వించి పంపుసెట్టు బిగించి రైతులను ఆదుకున్నారా అంటే అదీ లేదు. పరిపాలనా పరమైన అనుమతుల పేరిట లబ్ధిదారుల సంఖ్య 1500కి పడిపోయిం ది. వీటిలో తవ్విన బోర్లు కేవలం 750 మాత్రమే. పంప్‌సెట్టు బిగించి ఉపయోగంలో ఉన్న బోర్లు ఎన్నంటే గుండుసున్నా. ఏటికేడు నిబంధనలు మారుస్తూ కాలయాపన చేయడం ఒక ఎత్తయితే రిగ్గు కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించడంలో కూడా చేతులెత్తేయడంతో జలకళ పథకం విషయంలో రైతులు నిలువునా వంచనకు గురయ్యారు. కాంట్రాక్టర్‌కు దాదాపు రూ.2 కోట్లవరకు బిల్లులు పెండింగ్ ఉన్నట్లు సమాచారం. సాగుకు నీటి విషయంలో బోర్ల ద్వారా ప్రత్యామ్నాయ మార్గం ఉన్నప్పటికీ ప్రభుత్వ మోసకారి తనం వల్ల నిండా మునిగిపోయామని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

రకరకాల పిల్లిమొగ్గలు...

ప్రభుత్వం జలకళ పథకం విషయంలో తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి ఈ ఐదేళ్లలో పలుమార్లు పిల్లిమొగ్గలు వేసింది. నిబంధనల మారుస్తూ పథకం ప్రయోజనాలను రైతుకు అందించడంలో మాత్రం అంతులేని నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. తొలుత ప్రకటించిన మార్గదర్శకాలలో కరెంటు కనెక్షన్ ఉచితం అని చెప్పింది. రెండేళ్లు గడిచేసరికి ఆ వ్యయాన్ని లబ్ధిదారులే భరించాలని మాటమార్చింది. ఇదే కాదు బోరు తవ్వించే విస్తీర్ణం విషయంలో కూడా పలు దఫాలుగా నిబంధనలను సవరించింది. చిన్న, సన్నకారు రైతుల సంక్షేమం కోసమే జలకళ పథకం అని ఊదరగొట్టిన ప్రభుత్వం కరెంటు కనెక్షన్ల విషయంలో ఆ భారం రైతులే మోయాలని చెప్పి వారి ఆశలపై నీళ్లు చల్లింది. తొలుత ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు విద్యుత్ కనెక్షన్ కూడా ఉచితంగా ఇస్తామని అంతకన్నా ఎక్కువ పొలం ఉన్న రైతులకు మాత్రం ఒక్క బోర్ మాత్రమే తవ్విస్తామని ప్రభుత్వం నమ్మబలికింది. ఇదీ ఆచరణకు నోచుకోలేదు. ఉచితంగా కరెంటు కనెక్షన్ ఇచ్చే విషయంలో కూడా వ్యయపరిమితి విధించి రైతుల నడ్డి విరిచింది. నిబంధనల మార్పుతోనే ఐదేళ్లు కాలక్షేపం చేసిన ప్రభుత్వం అన్నదాతలకు జలకళ పథకం ఫలాలను అందకుండా చేసింది.

కార్యాలయాల చుట్టూ తిరిగి

జలకళ పథకం ద్వారా బోర్లు తవ్వించుకోవడానికి అన్నదాతలు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగి విసిగిపోయారు. అరకొరగా తవ్విన బోర్లకు కరెంటు కనెక్షన్, పంపుసెట్టు బిగించే విషయంలో జాప్యంతో తవ్విన బోర్లు కూడా నిరుపయోగంగా మారాయి. గత ప్రభుత్వంలో ఎన్టీఆర్ జలసిరి పేరిట బోర్లను క్రమం తప్పకుండా తవ్వించి తమను ఆదుకున్నారని ప్రస్తుతం ఏళ్లు గడుస్తున్నా బోర్లకు మోక్షం కలగడం లేదని అన్నదాతలు వాపోతున్నారు.



బ్రాహ్మణపల్లిలోని గడ్డివాములో నిల్వ ఉంచిన పెట్రోల్ బాంబుల తయారీ ముడిసరుకును స్వాధీనం చేసుకున్న పోలీసులు

బ్రాహ్మణపల్లిలో బాంబుల కలకలం

రాజుపాలెం, జూన్ 2: పల్నాడు జిల్లాలో పోలింగ్ హింసాత్మక ఘటనలు ఇంకా మరిచిపోలేదు. పోలీసులు పెద్దఎత్తున తనిఖీలు చేపడుతున్నారు. హెచ్చరికలు జారీ చేస్తున్నారు. పలువుర్ని అరెస్టు చేసి జైళ్లకు కూడా పంపారు. ఈ పరిస్థితుల్లో కూడా పెట్రో బాంబుల తయారీ సామగ్రి దొరకడంతో అటు పోలీసు అధికారులతో పాటు సామాన్య ప్రజలు కూడా బెంబేలెత్తిపోతున్నారు. రాజుపాలెం మండలం బ్రాహ్మణపల్లిలో పెట్రోల్ బాంబుల తయారీ ముడిసరుకును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామానికి తూర్పు దిక్కుగా ఉన్న ఓ గడ్డివాములో పెట్రోల్ బాంబులు దాచి ఉంచా రనే సమాచారం ఆదివారం పోలీసులకు అందింది. దీంతో రాజుపాలెం ఎస్ఐ షామీ ర్‌బాషా, సత్తెనపల్లి రూరల్ సీఐ రాంబాబు సిబ్బందితో వెళ్లి ఆ ప్రాంతంలో తనిఖీ చేశారు. పెట్రోల్ బాంబుల తయారీకి ఉపయోగించే ముడిసరుకును గుర్తించి ఉన్న తాధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఏఎస్పీ సోమశేఖర్, డీఎస్పీ గురునాథ బాబు అక్కడకు వచ్చి వాటిని పరిశీలించారు. బ్రహ్మణపల్లిపై ప్రత్యేక దృష్టి సారించా లని పోలీసులను ఆదేశిం చారు. గ్రామానికి చెందిన గుర్రాల జగన్మోహన్ రావుకు చెం దిన గడ్డివాములో 9 మద్యం క్వార్టర్ బాటి ళ్లు, 8 ఖాళీ బీరు బా టిళ్లు, 1 ఆఫ్ బాటిల్, పెట్రోల్ నింపిన రెం డు లీటర్ల బాటిళ్లు రెండు ఉన్నాయని ఎస్ఐ షామీర్ బాషా తెలి పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. వీటితో తమకు సంబంధం లేదని గుర్రాల జగన్మోహన్‌రావు తెలిపారు. ఎవరో గిట్టనివారు ఉద్దేశపూర్వకంగా తమ గడ్డివాములో దాచి కేసులో ఇరికించాలని చూస్తున్నారని చెప్పారు.

దిక్సూచి DIKSUCHI

కరెంట్ అఫైర్స్ / జనరల్ ఎస్సే

బిమ్స్‌టెక్



దేశాలు పరస్పరం సహకరించుకుంటూ, ఉమ్మడిగా అభివృద్ధి చెందే లక్ష్యంతో కూటమిగా జతకడుతుంటాయి. అదే అవి ఒక ప్రాంతానికి చెందిన దేశాలైతే భౌగోళిక, సాంస్కృతిక, సముద్రతీర అనుకూలతల వల్ల మరింత పటిష్టంగా ఆ కూటమి వర్ధిల్లే అవకాశం ఉంటుంది. ఇటువంటి అనుకూలతలు గల ఒకానొక కూటమే బిమ్స్‌టెక్.

బలహీనపడిన సార్క్‌కు ప్రత్యామ్నాయంగా బిమ్స్‌టెక్‌ను ముందుకు తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాల దృష్ట్యా ఈ కూటమి ఇటీవలికాలంలో మరింత ప్రాధాన్యం పొందుతోంది. అంతేకాక ఇటీవల(2024 మే 20) బిమ్స్‌టెక్ తొలి చార్టర్ అమలులోకి రావడంతో ఈ కూటమికి లీగల్ పర్సనాలిటీ సౌలభ్యమూ దక్కింది. దీనితో ఇకపై కొత్త దేశాలను కూటమిలోకి సులువుగా చేర్చుకోవడానికి, ఇతర కూటముల్లో, దేశాలతో ఈ కూటమి దౌత్యపరమైన చర్చలు జరపడానికి, కూటమి నిర్ణయాలు-తీర్మానాల పాటింపు ఇకపై చట్టబద్ధమై ఉండటానికి మార్గం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వార్తల్లో ఉన్న బిమ్స్‌టెక్ పూర్వాపరాలు, ఆవశ్యకత, ఎదుర్కొంటున్న సవాళ్లు, పటిష్ఠతకు తీసుకోవాల్సిన చర్యల కోణంలో పరిశీలించడం ముదావహం.

చారిత్రక నేపథ్యం

1997లో బ్యాంకాక్ డిక్లరేషన్ ద్వారా బంగ్లాదేశ్, ఇండియా, శ్రీలంక, థాయ్‌లాండ్ సభ్యులుగా 'బీఐఎస్‌టీ-ఈసీ' ఏర్పడింది. బీఐఎస్‌టీ-ఈసీ అంటే 'బంగ్లాదేశ్, ఇండియా, శ్రీలంక, థాయ్‌లాండ్ ఎకనమిక్ కోఆపరేషన్' అని అర్థం. అయితే ఇదే సంవత్సరం ఈ కూటమిలో మయన్మార్ కూడా చేరడంతో 'బీఐఎంఎస్‌టీ-ఈసీ' పేరు మారింది. అదేవిధంగా 2004లో నేపాల్, భూటాన్ కూడా ఈ కూటమిలో సభ్యులవడంతో దీని పేరును 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్, టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోపరేషన్(బీఐఎంఎస్‌టీఈసీ)'గా మార్చారు. ఈ కూటమి ప్రధాన కార్యాలయం బంగ్లాదేశ్‌లోని 'ఢాకా'లో ఉంది.

ప్రధాన ఉద్దేశం

బంగాళాఖాతం తీరం వెంబడి, సమీపంలో ఉన్న దక్షిణాసియా, ఆగ్నేయాసియాకు చెందిన కొన్ని దేశాలు తమ భౌగోళిక సామీప్యతను, స్థానిక వనరులను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా ప్రపంచీకరణ దుష్ప్రభావాలను ఉమ్మడిగా జయించే ప్రధానోద్దేశంతో బిమ్స్‌టెక్ కూటమిని ఏర్పాటుచేశాయి.

ప్రాథమిక సూత్రాలు

1. దేశాల సార్వభౌమత్వాన్ని ధృవీకరించడం.
2. ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించడం.
3. దేశాల రాజకీయపరమైన స్వాతంత్ర్యాన్ని గౌరవించడం.
4. దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం లేకుండా ఉండటం. 5. శాంతియుత పరస్పర సహజీవనం
6. ఉమ్మడి లబ్ధికి పాటుపడటం.
7. సభ్యదేశాల మధ్య ద్వైపాక్షిక, ప్రాంతీయ, బహుపాక్షిక సంబంధాలను, సహకారాన్ని పరిక్షించడం, పెంపొందించడం.

ప్రధాన సహకార అంశాలు

బిమ్స్‌టెక్‌లో ప్రధాన 14 అంశాలపరంగా పరస్పరం సహకరించుకోవడం జరుగుతుంది. అవి-

1. వాణిజ్యం, పెట్టుబడులు 2. వాణిజ్యం, సమాచార ప్రసారం 3. శక్తిరంగం 4. పర్యాటకరంగం 5. సాంకేతికరంగం 6. మత్స్యరంగం 7. వ్యవసాయరంగం 8. ప్రజారోగ్యం 9. పేదరిక నిర్మూలన 10. ఉగ్రవాద నిరోధం, అంతర్జాతీయ నేరాలు 11. పర్యావరణం, విపత్తు నిర్వహణ 12. సభ్యదేశాలకు చెందిన ప్రజల మధ్య పరస్పర అవగాహన 13. సాంస్కృతిక సహకారం 14. వాతావరణ మార్పులు

ఈ 14 పరస్పర సహకార అంశాలకు సంబంధించి ప్రతి దేశం కనీసం ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ రంగాలకు మార్గదర్శక దేశంగా బాధ్యతలు తీసుకుంటుంది. భారతదేశం రవాణా, టూరిజం, పర్యావరణ, విపత్తు నిర్వహణ, కమ్యూనికేషన్లు, అంతర్జాతీయ నేరాలు, ఉగ్రవాద నిరోధం అంశాలకు సంబంధించి బాధ్యతలు వహిస్తోంది.

బిమ్స్‌టెక్ వ్యవస్థాగత నిర్మాణం

- **చైర్మన్‌షిప్:** ఆల్ఫాబెటికల్ ఆర్డర్‌లో సభ్యదేశాలకు దక్కుతుంది.
- **సమ్మిట్(సమావేశం):** సభ్యదేశాధినేతలు హాజరయ్యే ఈ సమావేశాల్లో విధానపర నిర్ణయాలు తీసుకుంటారు. అందుకే ఇది అత్యున్నత అంగముగా గుర్తింపు పొందింది.
- **మంత్రిత్వ స్థాయి సమావేశం:** ఇది విధాన నిర్ణయపరంగా రెండో అత్యున్నతస్థాయి అంగము. సభ్యదేశాల విదేశీ వ్యవహారాలశాఖ మంత్రులు హాజరవుతారు.
- **సీనియర్ అధికారుల సమావేశం:** దీనికి సభ్యదేశాల విదేశీ వ్యవహారాలశాఖకు చెందిన అనుభవజ్ఞులైన సీనియర్ అధికారులు హాజరై చర్చిస్తారు.
- **వర్కింగ్ గ్రూప్ మీటింగ్:** బిమ్స్‌టెక్ సభ్యదేశాలకు చెందిన బంగ్లాదేశ్‌లోని రాయబారులు/ దౌత్యవేత్తలు ఢాకాలోని బిమ్స్‌టెక్ సెక్రటేరియట్‌లో ప్రతి నెలా సమావేశమవుతారు.
- **బిజినెస్ ఫోరం, ఎకనామిక్ ఫోరం:** బిమ్స్‌టెక్ ప్రాధాన్యతా రంగాల్లో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించే నిమిత్తం ఈ రెండు ఫోరమ్‌లు కీలకంగా వ్యవహరిస్తాయి.

ప్రాముఖ్యం

- బిమ్స్‌టెక్ రీజన్‌లో దాదాపు 1.5 బిలియన్ జనాభా అనగా ప్రపంచ జనాభాలో 22% ఉండటం వల్ల సభ్యదేశాలకు అతిపెద్ద మార్కెట్ అవకాశాలను అందిస్తోంది.
- బిమ్స్‌టెక్ దేశాల ఉమ్మడి జీడీపీ 3.6 ట్రిలియన్ డాలర్లు. ఇటీవలి కాలంలో 6.5% వరకూ సగటు వృద్ధిరేటు అంచనాలను ఇవి కలిగి ఉంటున్నాయి. ఇది ఈ ఆర్థికవ్యవస్థల పటిష్ట వృద్ధికి అనుకూల సంకేతాలనిస్తోంది.
- అదేవిధంగా ఈ కూటమి భౌగోళికత అయిన బంగాళాఖాత ప్రాంతంలో 15,792 చదరపు కిలోమీటర్ల మడ అడవులు, 8,471 చదరపు కిలోమీటర్లు పగడపు దీవులు, ఈస్టరీలు, సముద్రపు తాబేళ్ల పునరుత్పత్తి స్థావరాలు, సముద్ర కలుపు మొక్కలు వంటి విస్తార సముద్ర ఉత్పత్తులకు నిలయంగా ఉన్న పర్యావరణ సునిశిత ప్రాంతాలు ఉన్నాయి.
- బంగాళాఖాత సముద్ర మార్గం ద్వారా ఏటా ప్రపంచ వాణిజ్యంలో 25% జరుగుతుంది. అంతేకాక బంగాళాఖాత పరిసరాల్లో గల అపార ఖనిజ, సహజవాయు నిక్షేపాలు, మత్స్యసంపద వంటివి ఈ కూటమి దేశాలకు బ్లూ ఎకానమీ పరమైన అవకాశాలను అందిస్తునాయి. ఈ ప్రాంతంలో ప్రపంచంలోని చేపలవేటలో 7% అంటే ఆరు మిలియన్ టన్నులు(నాలుగు వందల కోట్ల డాలర్ల) చేపలవేట సాలీనా జరుగుతుంది.
- భూ పరివేష్ఠిత దేశాలైన నేపాల్, భూటాన్‌లకు సముద్ర అందుబాటు సౌలభ్యం కలుగుతుంది.
- పాకిస్థాన్ నిరంతరం భారత్ చర్యలకు అడ్డుపడుతూ సార్క్ కూటమిని బలహీనపరుస్తున్న కారణంగా, మరో ప్రత్యామ్నాయ కూటమి అవసరం ఈ భౌగోళిక ప్రాంతంలో ఏర్పడిన దృష్ట్యా, పాకిస్థాన్ రహితంగా ఉన్న బిమ్స్‌టెక్ ఆ స్థానాన్ని భర్తీ చేయగలదన్న ఆశాభావం సభ్యదేశాల్లో ఉంది.
- బిమ్స్‌టెక్ భౌగోళిక ప్రాంతంలో అనేక ప్రాంతీయ అభివృద్ధి ప్రాజెక్టులు ఉండటం వల్ల ఈ కూటమి ఆవసరాన్ని మరింత పెంచుతోంది. ఆ ప్రాజెక్టుల్లో భారత్-మయన్మార్‌లకు చెందిన కళాదన్ ప్రాజెక్టు, భారత్ - మయన్మార్ - థాయ్‌లాండ్‌లను అనుసంధానించే ఏషియన్ ట్రై లేటరల్ హైవే ప్రాజెక్టు, బంగ్లాదేశ్, భూటాన్, ఇండియా, నేపాల్ మోటార్ వెహికల్ అగ్రిమెంట్ వంటివి ఉన్నాయి.

భారత్‌కు బిమ్స్‌టెక్ అవసరం

- సార్క్ క్రియాహీనమవుతోన్న నేపథ్యంలో భారతదేశం తన విదేశీ దౌత్య వ్యూహాలైన యాక్ట్ ఈస్ట్ పాలసీ, నైబర్‌హుడ్ ఫస్ట్ పాలసీల అమలుకు తోడ్పడుతుంది.
- బంగాళాఖాత ప్రాంతంలో, హిందూ మహాసముద్ర ప్రాంతంలో పట్టుసాధించడానికి చైనా చేస్తున్న ప్రయత్నాలను భారత్ ఈ కూటమి ద్వారా ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. చైనా స్ట్రింగ్ ఆఫ్ పెర్ల్స్, బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ ద్వారా భారత్ చుట్టూ వల వేయడానికి వినియోగించుకుంటున్న నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్, మయన్మార్, భూటాన్ వంటి దేశాలను బిమ్స్‌టెక్ కూటమి ద్వారా భారత్ చేరువ చేసుకోగలదు. అదేవిధంగా భారతదేశ 'సాగరమాల' పథకానికి కూడా ఈ కూటమి ఉపయుక్తం.
- ఈశాన్య రాష్ట్రాలకు సరిహద్దున గల మయన్మార్, బంగ్లాదేశ్‌లతో వాణిజ్యం, రాకపోకల పరమైన అనుకూలతలు సాధించడం ద్వారా ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుంది.
- ఈ కూటమి ఆగ్నేయాసియా, దక్షిణాసియా ప్రాంత దేశాలనే కాక హిమాలయ దేశాలు, బంగాళాఖాత తీర దేశాలను అందుబాటులోకి తెచ్చి సభ్య దేశాలతోపాటు భారత్‌కు కూడా బహుముఖ ఆర్థికలబ్ధిని చేకూర్చడంతోపాటు ఉగ్రవాదం, మాదక ద్రవ్యాలను దేశంలోకి చొరబడకుండా అడ్డుకోవడానికి సహకరిస్తుంది.
- ఈశాన్య భారత్‌కు అక్రమ వలసదారులను అడ్డుకోవడంలో బిమ్స్‌టెక్ కూటమి సభ్యత్వం తోడ్పడగలదు.

ఎదురవుతున్న సవాళ్లు

- ఈ కూటమి ప్రాధాన్యతా రంగాలైన వ్యవసాయం, ప్రజారోగ్యం, అనుసంధానం వంటివి చాలా విస్తారమైన అంశాలు. పైగా 14 ప్రాధాన్యతా రంగాలు ఉండటం వల్ల కూటమి లక్ష్యాలు విస్తారమై ఏ అంశం పరంగానూ ప్రత్యేక దృష్టి సారించలేకపోవడం.
- కూటమి ఆర్థికంగా పురోగమించాలంటే ఏర్పడాల్సిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఇంకా పట్టాలెక్కకపోవడం ఈ కూటమి లక్ష్యాలకు ప్రధాన ఆటంకంగా ఉంది.
- సభ్యదేశాల మధ్య అంతర్గతంగా ఉన్న సమస్యలు, సరిహద్దు వివాదాలు వంటివి (ఉదాహరణకు ఇండియా-నేపాల్ సరిహద్దు సమస్య, ఇండియా-బంగ్లాదేశ్ అక్రమ వలసల సమస్య, ఇండియా-శ్రీలంక కచ్చతీవు వివాదం మొదలైనవి) కూటమి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి.
- థాయ్‌లాండ్, మయన్మార్ వంటి దేశాలు బిమ్స్‌టెక్ కంటే ఏసియన్ కూటమి వైపు ఎక్కువ మొగ్గు చూపుతూ బిమ్స్‌టెక్‌పై తక్కువ ఆసక్తిని ప్రదర్శిస్తుండటం, అదేవిధంగా ఇతర సభ్యదేశాలు కూడా ఇతరత్రా ప్రాంతీయ కూటముల వైపు మొగ్గు కలిగి ఉండటం.
- ఇంతవరకూ బిమ్స్‌టెక్ బ్యాంక్ ఏర్పడకపోవడం, నిధుల వితరణ, సమకూర్పు వంటి ఒక కూటమి మనుగడకు కావల్సిన ఆర్థిక యాజమాన్యం బలహీనంగా ఉండటం.
- ప్రతి రెండేళ్లకోసారి నిర్వహించాల్సిన బిమ్స్‌టెక్ సమ్మిట్ నిర్వహణలో నిర్లక్ష్యం. ఇప్పటివరకూ కేవలం అయిదు సమ్మిట్‌లే జరగడం. తద్వారా ఆర్థిక, సాంస్కృతిక, మౌలికరంగపరమైన సంస్థల మధ్య సరైన అనుసంధానత అంటూ ఇంకా ఏర్పడకపోవడం.

పటిష్ఠతకు తీసుకోవాల్సిన చర్యలు

1. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని వీలైనంత త్వరగా పట్టాలెక్కించడం.
2. క్రమం తప్పకుండా ద్వైవార్షికంగా బిమ్స్‌టెక్ సమ్మిట్‌ను జరిపి కార్యాచరణ ప్రణాళికలు అమలుచేయడం.
3. 14 ప్రాధాన్యత రంగంలో అతి ప్రాధాన్యతా రంగాలను గుర్తించి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం.
4. బిమ్స్‌టెక్ బ్యాంకు ఏర్పాటును వేగిరం చేయడం.
5. ఇండియా పెద్దన్నపాత్ర వహిస్తూ, బిమ్స్‌టెక్‌లో ఆధిపత్యం చెలాయిస్తోందన్న అపవాదును తొలగించుకునేందుకు 'గుజ్రాల్ డాక్టరిన్' వంటి చొరవలను భారత్ ఆరంభించడం.
6. బ్లూ ఎకానమీ దిశగా సభ్యదేశాలను ఉత్సాహపరిచేందుకు భారత్ నేపాల్, భూటాన్ వంటి దేశాలకు తన తీరప్రాంతంలో కార్యకలాపాలకు అవకాశం కల్పించడం, బంగ్లాదేశ్, మయన్మార్‌లకు సాంకేతిక సహకార బదిలీ ద్వారా వాటిని ఆకట్టుకోవడం వంటి చర్యలపరంగా కూటమిని బలపరిచేందుకు కూటమిలో పెద్ద దేశమైన భారత్ చొరవ తీసుకోవాల్సి ఉంది.
7. డిజిటల్ ఎకానమీ, స్పేస్ టెక్నాలజీ వంటి అంశాలను కూడా ప్రాధాన్యతాంశాల్లో చేర్చి ఇతర బిమ్స్‌టెక్ దేశాలకు భారత్ సహకరించడం ద్వారా ఈ కూటమిని పటిష్ఠం చేసే అవకాశం ఉంది.

భౌగోళికంగా బంగాళాఖాత తీర దేశాలే కూటమి అని వ్యవహరిస్తున్నా, అంతకుమించి ఇతర ప్రాంతాలనూ ఇప్పటికే కలుపుకొని ఇకపై ఇతర దేశాలకూ ఆహ్వానం పలకడానికి సిద్ధంగా ఉన్న బిమ్స్‌టెక్ వ్యూహాత్మకంగా, భౌగోళికంగా అనుకూలతలపరంగా ఎన్నో కలిసివచ్చే అంశాల సమాహారంగా ఉంది. అంతేకాక ఇటీవల సాధించిన 'లీగల్ పర్సనాలిటీ' ధృవీకరణ వల్ల తన చర్యలు అధీకృతమయ్యే సౌలభ్యం దృష్ట్యా కూడా ఈ కూటమి ప్రభావవంతంగా వ్యవహరించగలిగే లక్షణాన్ని సొంతం చేసుకుంది. ఇక కావల్సింది సభ్యదేశాల్లో కూటమి సాఫల్యం దిశగా అంకితభావం మాత్రమే. కూటమిలో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ, అత్యంత ప్రయోజనం పొందగల దేశమైన భారత్‌పై ఈ కూటమి పరిరక్షణ బాధ్యతలు ఒకింత ఎక్కువగానే ఉన్నాయని చెప్పవచ్చు.



ఎం.బాలలత, సివిల్స్ మెంటార్

దొంగచాటుగా అమెరికాకు హరీశ్‌రావు

- ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును కలిశారు
- ఇప్పట్లో తెలంగాణకు రావద్దని చెప్పి వచ్చారు
- ట్యాపింగ్ కేసులో కేసీఆర్ జైలుకెళ్లడం ఖాయం
- మీడియాతో టీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సూచన మేరకు గత నెల 27న ఎమిరేట్స్ విమానంలో దొంగచాటుగా అమెరికా వెళ్లిన మాజీ మంత్రి హరీశ్‌రావు.. అక్కడే ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును కలిశారని ఆ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. ఇప్పట్లో తెలంగాణకు రావద్దని అయనకు చెప్పి వచ్చారని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావు అప్రూవర్‌గా మారితే తాను, తన కొడుకు కేటీఆర్ జైలుకు వెళ్లాల్సి వస్తుందన్న భయంతో కేసీఆరే హరీశ్‌రావును అమెరికా పంపారని తెలిపారు. 27వ తేదీ తెల్లవారు జామున 4.30గంటలకు ఎమిరేట్స్ విమానం(ఈకే 525)లో కుటుంబ సమేతంగా అమెరికా వెళ్లిన హరీశ్‌రావు.. శనివారం ఉదయం తిరిగి వచ్చారని పేర్కొన్నారు. ఒక ప్రజాప్రతినిధి విదేశాలకు వెళ్లే ముందు మీడియాకు వెల్లడించడం ఆనవాయితీ అని, కానీ.. హరీశ్ అమెరికా వెళ్లి వచ్చిన సంగతి ఎవరికైనా తెలుసా? అని ప్రశ్నించారు. ప్రభాకర్‌రావును హరీశ్ కలిసినప్పుడు అక్కడ బయట ఉన్న వాళ్లే తనకు ఈ విషయం చెప్పారన్నారు. హరీశ్‌కు దమ్ముంటే అమెరికా వెళ్లి ప్రభాకర్‌రావును కలవలేదంటూ ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆదివారం మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. అధికారులతో ఫోన్ ట్యాపింగ్‌లు చేయించి.. తెలంగాణను కేసీఆర్ నవ్వుల పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు, మీడియా యాజమాన్యాలు, వ్యాపారుల ఫోన్లను ట్యాప్ చేసి, రూ.వేల కోట్లు వసూళ్లు చేశారని ఆరోపించారు. ప్రభాకర్‌రావును పట్టుకునేందుకు రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయాలని నెల క్రితం కేంద్రానికి లేఖ రాసినా, స్పందన రాలేదని వెల్లడించారు. బీజేపీ, బీఆర్ఎస్ మిలాఖత్ అయినందునే స్పందించడం లేదని ఆరోపించారు. ఇవాళ కాకుంటే రేపైనా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి అనుమతి తెచ్చుకుని రెడ్ కార్నర్ నోటీసు జారీ చేస్తామని, ప్రభాకర్‌రావును రాష్ట్రానికి తీసుకొస్తామని చెప్పారు. ఆ తర్వాత చట్టం తన పని తాను చేసుకుపోతుందని, కేసీఆర్, హరీశ్‌రావులు ఎక్కడ ఉంటరో తనకు తెలియదన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు రుజువైతే ఏడేళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా ఈ దొంగచాటు వ్యవహారం పక్కన పెట్టి.. తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని కేసీఆర్‌కు సూచించారు.

4వ తేదీ తర్వాత బీఆర్ఎస్ క్లోజ్

ఈ నెల 4న లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ దుకాణం మూతపడబోతుందని, 16 స్థానాల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా రావని మంత్రి కోమటిరెడ్డి జోస్యం చెప్పారు. లోపాయికారి ఒప్పందంలో భాగంగా ఒకటి, రెండు తప్ప అన్ని లోక్‌సభ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నేతలు.. బీజేపీకి ఓట్లు వేయించారని ఆరోపించారు. అందుకే తెలంగాణలో 9 నుంచి 11 సీట్లు వస్తాయంటూ బీజేపీ నేతలు ధీమాగా ఉన్నారన్నారు. కానీ, అదంతా జరిగే పని కాదని, కాంగ్రెస్‌కు కనీసం 12 సీట్లు వస్తాయని చెప్పారు. మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఎక్కువ మంది ప్రజాప్రతినిధుల బలం ఉండడం వల్లే బీఆర్ఎస్ గెలిచిందని పేర్కొన్నారు. కేసీఆర్‌లాగా ప్రజాప్రతినిధులను సంతలో పశువుల్లా కొనే చిల్లర పార్టీ కాంగ్రెస్ కాదని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల దగ్గర దోచుకున్న డబ్బులు ఉన్నందునే... క్యాంపులు పెట్టి గెలిచారన్నారు.

వేధించి.. విముక్తి

తప్పు చేయకున్నా పీఆర్ ఇంజనీర్లు విలవిల

- టీడీపీ నేతలకు బిల్లులు ఎగ్గొట్టేందుకు వైసీపీ సర్కారు ఐదేళ్లుగా కక్షసాధింపు
- తనిఖీలు, కేసులతో ఇంజనీర్లు హడల్
- దాదాపు 800 మందిపై కేసుల బనాయింపు
- ఐదేళ్లూ వేధించి ఇప్పుడు ఉపశమనం
- వాళ్లకేదో మేలు చేసినట్లు సర్కారు బిల్డప్

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

గత ప్రభుత్వంలో సిమెంటు రోడ్లు వేసిన టీడీపీ నేతలకు బిల్లులు ఎగ్గొట్టేందుకు వైసీపీ సర్కారు పంచాయతీరాజ్ ఇంజనీర్లను బలిపశువుల్ని చేసింది. ఈ శాఖలో 2 వేలమందికి పైగా ఇంజనీర్లు ఉండగా, దాదాపు 800 మందిపై కేసులు పెట్టించింది. ఐదేళ్లూ రకరకాల తనిఖీలు, కేసులతో వేధించి చివరకు ఎన్నికల సమయంలో విముక్తి లభించింది. ఒక మనిషిని కొట్టి గాయం చేసి, ఆ దెబ్బకు మందు వేసి ఉపశమనం కలిగించినట్టుగా పంచాయతీరాజ్ ఇంజనీర్ల పరిస్థితి తయారైంది. గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ పథకం మెటీరియల్ నిధులతో 10 వేల కిలోమీటర్ల మేర సిమెంట్ రోడ్లు వేసి చరిత్ర సృష్టించారు. వైసీపీ సర్కారు రాగానే.. అభివృద్ధి చేయడమే తప్పన్నట్టుగా పంచాయతీరాజ్ ఇంజనీర్లకు చుక్కలు చూపించింది. ఈ ప్రభుత్వంలోని బాధితుల్లో మొదటి స్థానం వారిదే. ఇంజనీర్లపై విజిలెన్స్ కేసులు పెట్టారు. కొంత మందిపై ఏసీబీ కేసులు కూడా నమోదు చేశారు. దీంతో పలువురు ఇంజనీర్లు తీవ్ర మానసిక క్షోభ అనుభవించారు. కొందరు రోగాల బారినపడ్డారు. మరికొందరు మానసిక క్షోభతో మరణించారు. ఇంజనీర్ల నిరవధిక పోరాటంతో ఎట్టకేలకు ప్రభుత్వం తలొగ్గి విజిలెన్స్ కేసులను వెనక్కి తీసుకుంది. విముక్తి పొందిన వారిలో రెండు, మూడేళ్లలో రిటైర్ కాబోతున్న ఇంజనీర్లు కూడా ఉన్నారు. పనుల్లో అవకతవకలు జరగకపోయినా టీడీపీకి చెందిన మాజీ సర్పంచ్‌లకు బిల్లులు ఎగ్గొట్టేందుకు తమను వేధించారని ఇంజనీర్లు వాపోతున్నారు. మిగిలిన జిల్లాలకు చెందిన ఇంజనీర్లపై కేసులు అలాగే ఉన్నాయి.

జవహర్ హయాంలోనే...

ప్రస్తుత సీఎస్ జవహర్‌రెడ్డి గత ప్రభుత్వంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శిగా ఉన్నారు. ఆ సమయంలోనే సిమెంటు రోడ్లు వేశారు. వాస్తవానికి గత ప్రభుత్వంలో పనులు చేపట్టేందుకు తగినంతమంది సిబ్బంది లేరు. ఇంత భారీ స్థాయిలో పనులు చేపట్టలేమని అప్పట్లో ఇంజనీర్లు నిస్సహాయత వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి వచ్చే ఉపాధి నిధులు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరముందని, ఇందుకు సహకరించాలని అప్పట్లో ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇంజనీర్లను ఒప్పించారు. ఇంజనీర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తామని జవహర్‌రెడ్డి కూడా వారికి భరోసా ఇచ్చి ఒప్పించారు.

చంద్రబాబు ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో పెద్దఎత్తున సిమెంటు రోడ్లు నిర్మించారు. ఈ పనులు చేపట్టిన అప్పటి సర్పంచ్‌లకు బిల్లులు చెల్లించే లోపే ప్రభుత్వం మారింది. వైసీపీ సర్కారు వచ్చాక కక్షపూరిత వైఖరితో సర్పంచ్‌లకు బిల్లులు ఎగ్గొట్టేందుకు చేయని ప్రయత్నమంటూ లేదు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి నిధులు ఇచ్చినా.. పంచాయతీలకు బిల్లులు ఇవ్వకుండా ఇతర అవసరాలకు వాడుకుంది. దీంతో పదవీకాలం ముగిసిన

బిల్లులు ఎగ్గొట్టేందుకు...

సర్పంచ్‌లు కోర్టును ఆశ్రయించారు. ఆ పనుల్లో అవకతవకలు జరిగాయని కోర్టును మభ్యపెట్టేందుకు ప్రభుత్వం ఇంజనీర్లను పావుల్ని చేసింది. ఇంజనీర్లను టార్గెట్ చేసేలా విజిలెన్స్ అధికారులతో తనిఖీలు చేయించింది. అంతటితో ఆగకుండా కొన్నిచోట్ల ఏసీబీ తనిఖీలకు కూడా పురమాయించింది. గతంలో చేపట్టిన పనులపై విచారణ చేపడుతున్నామని, నివేదిక వచ్చిన తర్వాత బిల్లులు చెల్లిస్తామని ఏడాది పాటు హైకోర్టును ప్రభుత్వం మభ్యపెట్టింది. ఈ పనుల్లో ఉపాధి నిధులు మిళితమైనందున ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు మూడు రకాల తనిఖీలు నిర్వహించారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీలు చేసి నాణ్యతను పరిశీలించారు. ఎక్కడైనా లోపాలుంటే జరిమానాలు విధించారు. వారితో పాటు సోషల్ ఆడిట్ సిబ్బంది కూడా ఈ పనులను పరిశీలించారు. అంతేగాక ఇతర శాఖల ఇంజనీర్లను నియమించి తనిఖీలు చేపట్టారు. జిల్లా కలెక్టర్లు పంపిన వివరాల్లో పనులకు సంబంధించి అసంపూర్ణ సమాచారముందని ప్రణాళిక శాఖ అధికారులు భావించారు. సుమారు 5,679 పనులకు అగ్రిమెంట్ నంబర్ వేయలేదని, 263 పనులకు ఎంబుక్స్ నంబర్లు లేవని, 698 పనులకు రికార్డింగ్ తేదీలు వేయలేదని, 712 పనుల్లో చెక్ మెజర్‌మెంట్ తేదీలు సూచించలేదని, 1124 పనులకు సంబంధించి అగ్రిమెంట్ చేసిన పని కంటే ఎక్కువ చేశారని కలెక్టర్లు ఇచ్చిన నివేదిక ద్వారా గుర్తించినట్లు చెప్పారు. ఈ పనులన్నింటిపై సమగ్రంగా విచారణ చేపట్టి నాణ్యతను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ప్రణాళిక శాఖ కార్యదర్శి అప్పట్లో ఓ లేఖ ద్వారా విజిలెన్స్‌ను కోరారు. టీడీపీకి చెందిన మాజీ సర్పంచ్‌లకు బిల్లులు చెల్లించరాదన్న మొండి పట్టుదలతో ఉన్న ప్రభుత్వం విజిలెన్స్ ఏసీబీ విచారణకు ఆదేశించడంతో ఇంజనీర్లకు కంటి మీద కునుకు కరువైంది. చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఉపాధి హామీ పథకం మెటీరియల్ పనుల్లో జరిగిన అవకతవకలపై విచారణ చేయడానికి వాటికి సంబంధించిన డాక్యుమెంట్లను సిద్ధంగా ఉంచాలని ఏసీబీ అధికారులు పంచాయతీరాజ్ ఉన్నతాధికారులకు లేఖ రాశారు.

ఇంజనీర్లు బెంబేలు

వైసీపీ ప్రభుత్వంలో వరుస తనిఖీలతో పంచాయతీరాజ్ ఇంజనీర్లు బెంబేలెత్తిపోయారు. టీడీపీ నేతలకు బిల్లులు ఎగ్గొట్టేందుకు విచారణ పేరిట ఇంజనీర్లను వేధించారు. తప్పులు జరగకపోయినా విచారణ చేపట్టడమేంటని గత ప్రభుత్వంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శిగా ఉన్న ప్రస్తుత సీఎస్ జవహర్‌రెడ్డికి ఇంజనీర్లు మొరపెట్టుకున్నారు. మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ముత్యాలనాయుడిని పలుమార్లు బతిమాలాల్సిన దుస్థితి ఏర్పడింది. ఓ వైపు తనిఖీలతో హడలిపోగా.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బుడితి రాజశేఖర్ ఈ కేసును బూతద్దంలో చూడటంతో ఇంజనీర్ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. చివరకు పెద్దిరెడ్డి, ముత్యాలనాయుడు జోక్యం చేసుకోవడంతో ఇంజనీర్లపై కేసులు ఎత్తేస్తున్నట్లు ఆదేశాలిచ్చారు. టీడీపీ నేతలకు బిల్లులు నిలిపేసేందుకు ఇంజనీర్లను వేధించిన వైసీపీ సర్కారు చివరకు వారిపై విజిలెన్స్ కేసులు ఎత్తేసి మేలు చేశామంటూ ఇదేదో ఘన కార్యంగా చెబుతోంది. ఎన్నికల సమయంలో ఉన్నతాధికారులకు మంత్రి పెద్దిరెడ్డి ఫోన్ చేసి ఇంజనీర్లకు హామీ ఇచ్చామని, వారిపై ఎలాంటి విజిలెన్స్ కేసులు లేకుండా చేయాలని సూచించారు. దీంతో మంత్రి తమకు సాయం చేశారంటూ ఇంజనీర్ల సంఘాలు కృతజ్ఞతలు చెప్పాయి. క్షేత్రస్థాయి ఇంజనీర్లు మాత్రం తమను అకారణంగా విజిలెన్స్ కేసుల్లో ఇరికించి, ఇప్పుడు మేలు చేసినట్టు వైసీపీ సర్కారు బిల్డప్ ఇస్తోందని విమర్శిస్తున్నారు.

గ్రామదేవత జాతరలో విషాదం

- ట్రాక్టర్‌కు తగిలిన విద్యుత్ తీగలు.. ఇద్దరు మృతి


బెంగళూరు, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): గ్రామ దేవత జాతరలో పల్లకీ ఉత్సవంలో విషాదం నెలకొంది. పల్లకీని తీసుకువస్తున్న ట్రాక్టర్‌కు విద్యుత్ షాక్ తగలడంతో ఇద్దరు భక్తులు మృతి చెందారు. బెంగళూరు శివారులోని ఎలక్ట్రానిక్ సిటీకి అనుబంధమైన గొల్లహళ్లిలో శనివారం రాత్రి జరిగిన ఈ ప్రమాదంలో వీరసంద్ర నివాసి రంగనాథ్ (33), యరండహళ్లి నివాసి హరిబాబు (25) ప్రాణాలు కోల్పోయారు. గొల్లహళ్లిలో గ్రామ దేవత జాతరలో భాగంగా పల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఉత్సవం ముగిసి తిరిగి వస్తుండగా పల్లకీకి విద్యుత్ తీగలు తగిలాయి. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్‌కు విద్యుత్ షాక్ తగిలింది. అతన్ని రక్షించేందుకు వెళ్లిన మరో వ్యక్తికీ షాక్ తగిలింది. తీవ్రంగా గాయపడిన వారిని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందారు. ఈ మేరకు ఎలక్ట్రానిక్ సిటీ పోలీసులు కేసు నమోదు చేశారు.



పల్లకీకి తగిలిన విద్యుత్ తీగలు

టెరిటోరియల్ ఆర్మీలో చేరిన భవ్య

- కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా గుర్తింపు



బెంగళూరు, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ కర్ణాటక రాష్ట్ర అధికార ప్రతినిధి, సోషల్ మీడియా విభాగంలో కీలకంగా వ్యవహరిస్తున్న భవ్య నరసింహమూర్తి టెరిటోరియల్ ఆర్మీలో చేరారు. కొన్నేళ్లుగా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా మాత్రమే పరిచయం ఉన్న భవ్య ప్రస్తుతం ఆర్మీలో లెఫ్టినెంట్ హోదా పొందారు. టెరిటోరియల్ ఆర్మీలో చేరినట్టు సోషల్ మీడియాలో ఆమె ఆదివారం వెల్లడించారు. దక్షిణాది నుంచి ఎంపికైన తొలి మహిళ, ప్రాంతీయ సైన్యాధికారిగా, లెఫ్టినెంట్‌గానూ భవ్య నరసింహమూర్తి నిలిచారు. 2022లో డైరెక్టరేట్ జనరల్ టెరిటోరియల్ ఆర్మీ నిర్వహించిన పరీక్షల్లో ఏకైక మహిళా ప్రాంతీయ సైనిక అధికారి అనే గౌరవానికి ఎంపికయ్యారు. ప్రాంతీయ సైన్యం అంటే రెగ్యులర్ ఆర్మీ కాదు. దేశపౌరులు తమ వృత్తితో పాటు సైన్యంలో భాగమై దేశసేవ చేసే అవకాశాన్ని కల్పిస్తారు. టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని, పారాచూట్ రెజిమెంట్ ప్రాంతీయ సైనిక అధికారిగా వ్యవహరించారు. రాజస్థాన్‌కు చెందిన సచిన్ పైలెట్, బీజేపీకి చెందిన అనురాగ్ ఠాకూర్ కూడా టెరిటోరియల్ ఆర్మీలో చేరి గుర్తింపు పొందారు. ఏడాదికి రెండు నెలలపాటు టెరిటోరియల్ ఆర్మీలో విధులు నిర్వహిస్తారు. రాష్ట్ర ప్రజలు ఆశీస్సులు అందించాలని ఆమె సోషల్ మీడియా ద్వారా ఆకాంక్షించారు. భవిష్యత్తులో రాజకీయాల్లో దేశసేవ చేయదలిచానని, అంతకంటే ముందు దేశ సరిహద్దులో సేవ చేసే భాగ్యం లభించిందని పేర్కొన్నారు. 2024 మే నెలలో ఇండో-పాక్ ఎల్‌ఓసీ (నియంత్రణ రేఖ) వద్ద ఉండే శిబిరంలో శిక్షణ పొందానని భవ్య వెల్లడించారు.

నేడు రౌస్ అవెన్యూ కోర్టుకు కవిత

- కస్టడీ పొడిగించాలని కోరనున్న దర్యాప్తు సంస్థలు!

న్యూఢిల్లీ, జూన్ 2(ఆంధ్రజ్యోతి): ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తిహాడ్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సోమవారం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపర్చనున్నారు. జ్యుడీషియల్ కస్టడీ ముగియనుండడంతో ఆమెను కోర్టు ఎదుట హాజరు పరచనున్నారు. కవితతోపాటు చరణ్‌ప్రీత్, దామోదర్ శర్మ, ప్రిన్స్ కుమార్, అరవింద్ సింగ్‌లను నిందితులుగా పేర్కొంటూ రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ వేసిన అనుబంధ చార్జిషీట్‌ను గత నెల 29న న్యాయమూర్తి అంగీకరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. కవిత, చరణ్‌ప్రీత్‌లు ఇప్పటికే జ్యుడీషియల్ కస్టడీలో ఉండడంతో వారికి న్యాయస్థానం ప్రొడక్షన్ వారెంట్లు జారీ చేసింది.



వెంకటపాలెం శిబిరంలో బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేస్తున్న మహిళలు

అక్కడ సంబరాలు.. ఇక్కడ శోకాలు

- రాజధాని లేని రాష్ట్రంగా మార్చిన జగన్‌రెడ్డి
- 1629వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళనలు

తుళ్లూరు, జూన్ 2: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు వాళ్లు జరుపుకొంటుంటే, సీఎం జగన్‌రెడ్డి మూడు ముక్కలాటతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసి, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శోకాన్ని మిగిల్చారని రాజధాని అమరావతి నిర్మాణానికి 33వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ మూడు రాజధానులకు వ్యతిరేకంగా రైతులు, మహిళలు, రైతు కూలీలు ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుంచి చేస్తున్న ఆందోళనలు నిరసన దీక్షలు ఆదివారం నాటికి 1629వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. లక్షల కోట్ల రాష్ట్ర సంపద అమరావతిని నాశనం చేసిన సీఎం జగన్ రెడ్డిని ప్రజలు ఈ ఎన్నికలలో ఇంటికి పరిమితం చేయబోతున్నారన్నారు. పక్క రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుంటే ఆంధ్రప్రదేశ్‌ని అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఏపీ అట్టడుగుకు పోయిందన్నారు. రాజధానిని నాశనం చేయాలనుకున్న వారు ప్రజా ద్రోహులని పేర్కొన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాల్లో ఆందోళనలు నిరసనలు కొనసాగాయి.

భారీ సీట్లతో కూటమి గెలివాలని హోమం



కూటమి విజయం సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని మందడంలో రాజశ్యామల హోమాలు చేస్తున్న రాజధాని రైతులు, మహిళలు

తుళ్లూరు, జూన్ 2: భారీ సీట్లతో కూటమి అభ్యర్థులు గెలిచి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, రాజధాని అమరావతి రైతులు మందడం పోలేరమ్మ అమ్మవారి ఆలయ ఆవరణలో రాజశ్యామల హోమం ఆదివారం నిర్వహించారు. తొమ్మిదిమంది దంపతులతో ఉదయం 10.30గంటలకు ఈ హోమాలు ప్రారంభించారు. చండీయాగం కూడా నిర్వహించారు. హోమాలలో పూర్ణాహుతి సమర్పించి కూటమి విజయం సాధించాలని సీఎంగా చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాలని వేడుకున్నారు. చంద్రబాబు నేతృత్వంలో అమరావతి పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధించి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీసీ బెజవాడ నరేంద్ర, రైతు జేఏసీ నాయకులు శ్యాంకిషోర్, కండెపాటి సతీష్,చంద్ర,పువ్వాడ సురేంద్ర,అనుమోలు గణేష్, ఆలూరి శ్రీనివాసరావు, ధనేకుల సుబ్బారావు, ఆలూరి మణి పూర్ణ, పేరారం రామారావు, రాజధాని రైతులు, మహిళలు రైతు కూలీలు పాల్గొన్నారు.

కౌంటింగ్ ఏజెంట్లు అనుక్షణం అప్రమత్తంగా వుండాలి

- కొమ్మారెడ్డి పట్టాభిరామ్

గుంటూరు, జూన్2 (ఆంధ్రజ్యోతి): కౌంటింగ్ ఏజెంట్లు కౌంటింగ్ హాల్లో ప్రవేశించింది మొదలు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, ఏమాత్రం ఏమరుపాటుగా ఉండకూడదని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ హెచ్చరించారు. గుంటూరులోని టీడీపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ అధ్యక్షతన ఆదివారం జోన్- 3 పరిధిలోని కూటమి అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్లకు పోస్టల్ బ్యాలెట్ శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టాభిరామ్, ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు, మాజీ శాసనసభ్యులు యామినీబాల, మంతెన రామరాజు హాజరయ్యారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి దామచర్ల శ్రీనివాసరావు, నగర ప్రధాన కార్యదర్శి ముత్తినేని రాజేష్‌లు కౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణను అందించారు. ఈ సందర్భం గా పట్టాభిరామ్ మాట్లాడుతూ కౌంటింగ్ రోజున పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ఏజెంట్లు ఫారం 18, గుర్తింపుకార్డు తీసుకొని 6 గంటలకల్లా కౌంటింగ్ హాలుకి చేరుకొని నిర్ణయించిన టేబుల్‌లో కూర్చోవాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్లు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఫార్మాట్- 1 తమ దగ్గర ఉంచుకోవాలని, అలాగే ఆర్వో ఇచ్చే నియోజకవర్గం మొత్తంగా పోలైన పోస్టల్‌బ్యాలెట్ ఓటింగ్ ఫార్మాట్ -2 కూడా దగ్గర ఉంచుకోవాలని చెప్పారు. ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టమ్ (ఈటీపీబీఎస్) ద్వారా సర్వీస్ ఓట్లను కౌంటింగ్ ప్రారంభమయ్యే అరగంట ముందువరకు కూడా తీసు కుంటారని, ఆ ఓట్లకు సంబంధించిన కాపీ ఆర్వో దగ్గర ఏజెంట్లు తీసుకోవాలని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్‌కి సంబంధించి 13సి అనే పెద్ద ఎన్వలప్‌లో అనే డిక్లరేషన్ ఫారం 13ఏ, బ్యాలెట్‌తో కూడిన చిన్న ఎన్వలప్ 13బీ ఉంటాయని, 13సీ ఎన్వలప్ కవర్ సీల్ సక్రమంగా ఉందా లేదా అని పరిశీలించుకోవాలని, ఒకవేళ కవర్ సీల్ తెరచి ఉన్నట్లయితే వెంటనే ఆర్వోకి ఫిర్యాదు చేయాలని చెప్పారు. 13సీ ఎన్వలప్ మీద ఓటర్ సంతకం చేసినా చేయక పోయినా ఓటు చెల్లుతుందన్నారు. తరువాత 13ఏ డిక్లరేషన్ ఫారం మీద బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబరు ఉందా లేదా అని గమనించుకోవాలని, అదే సీరియల్ నెం 13బి బ్యాలెట్ ఎన్వలప్ మీద కూడా ఉండాలని, లేకపోతే ఓటు చెల్లదని చెప్పారు. 13ఏ డిక్లరేషన్ ఫారంలో ఓటర్ ఓటరు సంతకం లేకపోతే ఓటు చెల్లదని చెప్పారు. కౌంటింగ్ ఏజెంట్లు పోస్టల్ బ్యాలెట్ 13సీ, 13ఏ, 13బీలోని వివరాలు సరిగా ఉన్నాయా లేదా అని గమనించుకోవాలన్నారు. తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లా డుతూ పోస్టల్ ఎక్కువ సమయం తీసుకునే అవకాశం ఉన్న పోస్టల్‌బ్యాలెట్ ఓట్లు లెక్కింపు సమయం లో ఏజెంట్లు ఎంతో సంయమనంతో ఓట్లు లెక్కింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు అప్రమ త్తంగా ఉండాలన్నారు. ఓట్ల పరిశీలనలో కానీ, లెక్కింపులో కానీ ఏజెంట్లకు ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఆర్వో లేదా అబ్జర్వర్ దృష్టికి లిఖితపూర్వకంగా తీసుకెళ్లాలని తెలి పారు. దామచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ కౌంటింగ్ జరిగేటప్పుడు బూత్‌ల వారీగా ఈవీఎం మిషన్ నెంబర్లను, అలాగే పోలైన ఓట్లను తప్పకుండా సరిచూసుకోవాలన్నారు. టెక్నికల్‌గా ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే చీఫ్ ఏజెంట్ లేదా అబ్జర్వ ర్‌కు తెలియజేయాలన్నారు. వైసీపీ ఏజెంట్లు కావాలనే రెచ్చగొట్టేలా వ్యవహరించే అవకాశం ఉందని, అలాంటి సందర్భాల్లో సంయమ నం పాటించడంతోపాటు అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. సమావేశంలో కంచర్ల శివరామయ్య, బొబ్బిలి రామారావు తదితరులు పాల్గొన్నారు.



కౌంటింగ్ ఏజెంట్ల శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న పట్టాభిరామ్

కౌంటింగ్ రోజు హింసకు తాడేపల్లి కుట్రలు



ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, జూన్ 2: రాష్ట్రంలో కౌంటింగ్ రోజు హింస రాజేసేందుకు తాడేపల్లి ప్యాలెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని మాజీ మంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం తన నివాసంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటమి తప్పనిసరి పరిస్థితుల్లో అల్లర్లకు దిగాలని ముందు నుంచే దురాలోచనల్లో ఉన్న వైకాపా ఎగ్జిట్ పోల్స్ అంచనాల తరువాత ఆ కుట్రలకు మరింత పదును పెడుతుందన్నారు. కూటమి ఘన విజయంతో పాటు తెలుగుదేశం ఒంటరిగానే సాధారణ ఆధిక్యాన్ని అందుకోనున్నందున అంచనాలను వైకాపా సీఎం జగన్‌రెడ్డి జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. ఏజెంట్లను రెచ్చగొట్టేలా వాఖ్యలు చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై నమోదైన కేసుల్లో వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వాదనలకు దిగాలని, ఘర్షణకు దిగాలని వైకాపా అధిష్ఠానం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్న నేపథ్యంలో వారి కౌంటింగ్ ఏజెంట్ల పైన రిటర్నింగ్ అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇదే సమయంలో పోస్టల్ బ్యాలెట్లపై హైకోర్టు చెంప పెట్టులాంటి తీర్పు ఇచ్చినా వైసీపీ కుట్రలు మాత్రం మానుకోలేదన్నారు. మొదటి నుంచి ఓటమి భయంతోనే ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఓట్లు వేయకుండా అడ్డుకోవాలని చూశారని, అది సాధ్యంకాక పోవటంతో ఇప్పుడు వాటిని చెల్లకుండా చెల్లకుండా చేయాలని కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. ఉద్యోగ వర్గాల్లో 90 శాతం ఓట్లు కూటమికి అనుకూలంగా పడ్డాయి అన్న అంచనాలే అందుకు కారణం అన్నారు. జూన్ 4వ ఫలితాలు అనంతరం చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయటం తథ్యం అన్నారు. ఎగ్జిపోల్స్ ఫలితాలను మించిన ఆధిక్యంతో కూటమి గెలవబోతుందని, రాష్ట్ర ప్రజలు ఎంత బలంగా మార్పు కోరుకున్నారో ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు.

పిడుగుపాటుకు ఇద్దరు రైతులు మృతి



పిడుగుపాటుకు మృతిచెందిన పెద్ది చినవీరయ్య, చిరతల శ్రీనివాసరావు

ఉన్నవ(యడ్లపాడు), జూన్ 2: పిడుగు పడి ఇద్దరు రైతులు మృతిచెందిన ఘటన పల్నాడుజిల్లా యడ్లపాడు మండలం ఉన్నవ గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన పెద్ది చినవీరయ్య(53), చిరతల శ్రీనివాసరావు(50) ఆదివారం తెల్లవారుజామున చెరో ట్రాక్టరుతో గ్రామం పరిధిలోని ఆచార్య చెరువు సమీపంలోగల పొలం దున్నేందుకు వెళ్లారు. పొలం దున్నుతున్న సమయంలో పెద్దగా ఉరుములు, మెరుపులతో వర్షం రావడంతో ఇద్దరూ ట్రాక్టర్లు దిగి సమీపంలోని వేప చెట్టు క్రిందకు చేరారు. అదే సమయంలో వారు నిలుచున్న చెట్టుపై పిడుగు పడి ఇరువురు అక్కడికక్కడే మృతిచెందారు. చినవీరయ్యకు భార్య రాజేశ్వరి, కుమారుడు, కుమార్తె ఉండగా, శ్రీనివాసరావుకు భార్య వీరమ్మ, కుమార్తె, కుమారుడు ఉన్నారు. గ్రామస్తుల ద్వారా సమాచారం అందుకున్న రెవెన్యూ, పోలీసు అధికారులు సంఘటన ప్రాంతానికి చేరుకుని వివరాలు నమోదుచేసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఏపీ చాంబర్స్ సెంట్రల్ జోన్ ఛైర్‌పర్సన్‌గా సక్కు మాధవి

విజయవాడ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ (ఏపీ చాంబర్స్) సెంట్రల్ జోన్ మహిళా పారిశ్రామికవేత్త విభాగం ఆదివారం ఏర్పాటైంది. గుంటూరులోని ఓ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు మహిళా విభాగాన్ని ఎన్నుకున్నారు. ఏపీ చాంబర్స్ తరఫున మొదటిసారిగా 2021లో విశాఖపట్నంలో మహిళా విభాగాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం ఈ విభాగంలో 100 మంది మహిళా పారిశ్రామికవేత్తలు సభ్యులుగా ఉన్నారు. దాదాపు రెండున్నరేళ్లుగా విశాఖ ప్రాంతంలోని మహిళా పారిశ్రామికవేత్తలకు మద్దతుగా ఈ విభాగం పనిచేస్తోంది. ఇదే క్రమంలో గుంటూరుతో పాటు పొరుగు జిల్లాలకు చెందిన మహిళా పారిశ్రామికవేత్తలతో సెంట్రల్ జోన్ మహిళా పారిశ్రామికవేత్తల విభాగం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏపీ చాంబర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్ర సుస్థిర అభివృద్ధికి, లింగ సమానత్వం, పేదరిక నిర్మూలన కోసం ఆర్థిక రంగంలో కూడా మహిళలను భాగస్వాములను చేయాలన్నారు. దేశంలో మహిళల ఆర్థిక సహకారం చూస్తే జీడీపీలో 17 శాతం మాత్రమే ఉందన్నారు. ఇది ప్రపంచ సగటు కంటే చాలా తక్కువ అన్నారు. వర్క్‌ఫోర్స్‌లో 50 శాతం మంది మహిళలను చేర్చుకోవటం వల్ల జీడీపీ వృద్ధిని 1.5 శాతం పెంచుకోవటం జరుగుతుందని ప్రపంచ బ్యాంక్ నివేదించిందని గుర్తుచేశారు. మెకిన్సే గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్ (ఎంజీఐ) అంచనా ప్రకారం 2025 నాటికి 68 మిలియన్ల మంది మహిళలను శ్రామికశక్తిలోకి తీసుకురావటం ద్వారా భారతదేశం తన జీడీపీని 700 బిలియన్ల డాలర్లకు పెంచుకుంటుందని అంచనా వేసిందన్నారు. అనంతరం సెంట్రల్ జోన్ మహిళా పారిశ్రామికవేత్తల విభాగం ఛైర్‌పర్సన్‌గా సక్కు మాధవి, వైస్ ఛైర్‌పర్సన్‌గా రాయపాటి మమత బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి విజ్ఞాన్ యూనివర్సిటీ ఛైర్మన్ లావు రత్తయ్య హాజరయ్యారు. ఏపీ చాంబర్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఎల్.రఘురామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, మహిళా పారిశ్రామికవేత్తల విభాగం ఛైర్‌పర్సన్ వై.గీత శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతో రాష్ట్రానికి పూర్వ వైభవం

- ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్



రేపల్లె, జూన్ 2: రాష్ట్రంలో ఎగ్జిట్ పోల్స్ అన్నీ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రావటం తథ్యమని చెప్పటం హర్షనీయమని, కూటమి ప్రభుత్వంతో రాష్ట్రంలో పూర్వవైభవం రానుందని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో అనగాని మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు రోజున వైసీపీ నాయకులు రెచ్చగొట్టే విధంగా అల్లర్లు సృష్టించే విధంగా కుటిల రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికే ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైసీపీ నాయకులు చేసిన అరాచకాలతో యావత్ దేశం నివ్వెరపోయిందన్నారు. ఐదేళ్ళ జగనాస్వర పాలన అంతమొందించే విధంగా ప్రజలు నిర్ణయం తీసుకున్నారని వైసీపీ పాలనలో ప్రజలు ఎవరు సంతోషంగా లేరని, రాష్ట్రాన్ని మూడు రాజధానుల పేరుతో దోచుకుతిన్నారన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా చేసిన జగన్‌కు పరాభవం తప్పదన్నారు. సహజవనరులైన ఇసుక, మట్టి, జగనన్న కాలనీల భూకొనుగోలులో లక్షల కోట్లు దోచుకు తిన్నారన్నారు. అలాంటి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపనున్నారని కూటమి ప్రభుత్వం రావటం తథ్యమని అన్ని వర్గాల ప్రజలను ఆర్థికంగా బలపడే విధంగా పాలన అందివ్వటం రాష్ట్రాభివృద్ధి చెయ్యటమే ధ్యేయంగా ముందుకు వెళ్ళనున్నామని తెలిపారు. వైసీపీ నాయకుల రెచ్చగొట్టే ధోరణికి ఎవరు స్పందించవద్దని రెండురోజుల పాటు సమన్వయం పాటించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పంతాని మురళీధరరావు, గూడపాటి శ్రీనివాసరావు, తాతా ఏడుకొండలు, కొలసాని రాము, ఎన్‌వీకే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాజధాని మహిళల శాపంతోనే వైసీపీ సమాధి

- నక్కా ఆనందబాబు



మాట్లాడుతున్న నక్కా ఆనందబాబు, కనపర్తి శ్రీనివాసరావు

గుంటూరు, జూన్ 2(ఆంధ్రజ్యోతి): రాజధాని మహిళల శాపం, చంద్రబాబు కంటకన్నీరు, దళితు ల ఊచకోతతో వైసీపీ సమాధై పోయిందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు నక్కా ఆనందబాబు విరుచుకుపడ్డారు. గుంటూరులోని క్యాంపు కార్యాల యంలో ఆదివారం ఆయన విలేక రులతో మాట్లాడారు. మెజారిటీ ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా రావటం హర్షనీయమన్నారు. 151 సీట్లతో అధికారంలోకి వచ్చిన జగన్మోహనరెడ్డి నీరో చక్రవర్తిలా వ్యవహరించి, రాష్ట్రాన్ని అన్నీ రంగాల్లో అధోగ తిపాలు చేసాడని ఆనందబాబు విమర్శించారు. అంబేడ్కర్ రాజ్యాంగాన్ని తుం గలో తొక్కి రాజారెడ్డి రాజ్యాంగాన్ని నడిపించారని అన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన విదేశీ విద్యా పథకానికి అంబేడ్కర్ పేరును తొలగించిన నీచుడు జగన్ అని మండిపడ్డారు. అన్యాయాన్ని ప్రశ్నించిన దళితులపైనే ఎస్సీ ఎస్టీ చట్టాన్ని ప్రయోగించి జైలుకి పంపిన చరిత్ర హీనుడు జగన్ రెడ్డని అన్నారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలను తరిమేసి రాక్షసానం దం పొందిన సైకో అని అన్నారు. టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనప ర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబు అసెంబ్లీలో శపథం చేసినరోజే జగన్ పతనం ప్రారంభమైందని, దేవాలయం లాంటి టీడీపీ రాష్ట్ర కార్యాలయం పై దాడి చేయటమేకాక చంద్రబాబుని వ్యక్తి గతంగా దూషించిన ఆకు రౌడీలందరికీ చక్రవడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని అన్నారు.



నరసరావుపేటలో ఏర్పాటు చేసిన పెదకూరపాడు కౌంటింగ్ కేంద్రాన్ని పెదకూరపాడు కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్, తదితరులు ఆదివారం పరిశీలించారు. - గుంటూరు (ఆంధ్రజ్యోతి)

శ్రీబగళాముఖి అమ్మవారికి
బంగారపు హారం సమర్పణ



దాత తోటకూర సాంబశివరావు అందజేసిన లక్ష్మీదేవి బంగారపు హారం అలంకరణలో శ్రీబగళాముఖి అమ్మవారు, పక్కన అమ్మవారికి అందజేసిన హారం

పిట్టలవానిపాలెం, జూన్ 2: మండలంలోని చందోలు గ్రామంలోవేంచేసిన శ్రీబగళాముఖి అమ్మవారికి రేపల్లె నియోజకవర్గం నగరం మండలం పుడివాడ గ్రామానికి చెందిన తోట కూర సాంబశివరావు ఆదివారం లక్షా30వేల రూపాయల విలువ చేసే లక్ష్మీదేవి బంగారపు హారాన్ని సమర్పించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి జి. నరసింహమూర్తి దా త అందజేసిన హారాన్ని అమ్మవారికి అలంకరించారు. ఆయనకు వేద ఆశీర్వచనాలు అందజేసి అమ్మవారి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేతల టోకరా!



దాచేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎరువుల షాపు వ్యాపారిపై ఫిర్యాదు చేయడానికి వచ్చిన ముత్యాలంపాడు గ్రామస్తులు

- ఎరువుల షాపు పేరుతో తొమ్మిది కోట్లు ఎగ్గొట్టిన వైనం
- బాకీలతో మాకు సంబంధం లేదని వైసీపీ నేత దుర్భాషలు

దాచేపల్లి: ఎరువుల షాపు పేరుతో జనం దగ్గర డబ్బులు తీసుకొని.. తోటి వాటాదారులు చనిపోవడంతో.. మిగిలిన వాటాదారుడు తమకు ఇవ్వాల్సిన తొమ్మిది కోట్ల బాకీలతో తనకు ఎటువంటి సంబంధం లేదని... అడిగితే బూతులు తిడుతున్నాడంటూ బాధితులు వాపోతున్నారు. ఆదివారం బాధితులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామానికి చెందిన మాజీ ఛైర్మన్ గొట్టిముక్కల సుబ్బమ్మ కుమారుడు మత్తారెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, బాలినేడి వెంకటరెడ్డి కలసి గత కొన్ని ఏళ్లుగా ఎరువుల వ్యాపారం చేశారు. కాగా ఇటీవల శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి మృతి చెందారు. అయితే వారికి గ్రామానికి చెందిన పలువురు రైతులు నగదు వడ్డీకి ఇచ్చారు. వారు మృతి చెందడంతో... వారి తోటి వాటాదారుడు మత్తారెడ్డిని గ్రామస్తులు డబ్బులు విషయం అడిగారు. తనకు ఆ బాకీలతో ఎటువంటి సంబంధం లేదని అతను తెగేసి చెప్పాడు. బాకీ ఇచ్చిన రుణదాతలు అంతా చిన్నా సన్నకారు రైతులు. సిమెంట్ కర్మాగారంలో రోజు వారీ కూలీలు. మాకు తొమ్మిది కోట్ల నగదు రావాలి. రుణం ఇచ్చిన వారిలో 150 మందికి పైగా ఉన్నాం. వారు వైసీపీ నేతలు కావడంతో వారికి ఎదురు చెప్పేవారు లేరు. మేము కూడా వైసీపీ కార్యకర్తలమే కానీ మాకు న్యాయం జరగటం లేదు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధితులు దాచేపల్లి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు.

ప్రాథమిక స్థాయి నుంచే సివిల్స్ లక్ష్యం కావాలి



శిక్షణకు హాజరైన విద్యార్థులతో ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు తదితరులు

గుంటూరు(విద్య), జూన్ 2: విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే సివిల్స్ లక్ష్యంగా కృషి చేయాలని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు సూచించారు బ్రాడీపేటలోని యూటీఎఫ్ హాలులో 11 రోజులపాటు నిర్వహించిన సివిల్స్ ఫౌండేషన్ శిక్షణా తరగతులు ముగింపు సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సివిల్ సర్వీసెస్ సాధించాలంటే జనరల్ స్టడీస్, కరెంట్ ఎఫైర్స్‌పై పూర్తిస్థాయిలో పట్టు సాధించాలని సూచించారు. అంతేకాకుండా మెంటల్ ఎబిలిటీ, జనరల్ సైన్స్, పాలిటీ, జాగ్రఫీ, ఇంగ్లీషు మొదలైన అంశాలపై పట్టు ఉండాలని పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ అర్హత, సిలబస్, పరీక్షా విధానం గురించి తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జేవీవీ నాయకులు బీ ప్రసాద్, జీవీవీ సుబ్బారాయుడు, సన్ సమన్వయకర్తలు సాయి, ఆషిష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా క్రీడాభివృద్ధి అధికారిగా పీ నరసింహారెడ్డి

గుంటూరు(తూర్పు), జూన్ 2: జిల్లా క్రీడాభివృద్ధి అధికారిగా పీ నరసింహారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బీఆర్ స్టేడియంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన వెంకటేశ్వరరావు పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో చీఫ్ కోచ్‌గా నరసింహారెడ్డి నియమితులయ్యారు. అనంతరం నరసింహారెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని క్రీడలు, క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి తన వంతు సహకారాలు అందజేస్తానని తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చీఫ్ కోచ్ నరసింహారెడ్డిని బీఆర్ స్టేడియం సిబ్బంది, కోచ్‌లు, వివిధ క్రీడల అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

ప్రకాశం జట్టుపై గుంటూరు ఘన విజయం

మంగళగిరి సిటీ, జూన్2: సెంట్రల్ జోన్ అండర్-15 మహిళల వన్డే టోర్నీలో భాగంగా మంగళగిరిలోని ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో ఆదివారం రెండు మ్యాచ్‌లు జరిగాయి. తొలుత ఉదయం కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల మధ్య జరిగిన మ్యాచ్‌లో కృష్ణా జిల్లా జట్టు 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పశ్చిమ గోదావరి జిల్లా జట్టు 15 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి కేవలం 55 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఓ.సాహితిశ్రీ 20 పరుగులు చేయగా, కృష్ణా బౌలర్లు వి.అక్షయ, ఆర్.మానస యశోద చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కృష్ణా జిల్లా జట్టు 9.2 ఓవర్లలో ఒక్క వికెట్ నష్టానికి 58 పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించింది. టీ.గుణచంద్రిక అత్యధికంగా 31 పరుగులు సాధించింది. మధ్యాహ్నం గుంటూరు, ప్రకాశం జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో గుంటూరు జిల్లా జట్టు 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ప్రకాశం జట్టు నిర్ణీత 25 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసింది. వి.శేతుసాయి 89 బంతుల్లో 19 ఫోర్లతో 111 పరుగులు సాధించి నాటౌట్‌గా నిలిచింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గుంటూరు జట్టు 24.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 158 పరుగులు చేసి లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది. కే.దీక్ష 89 బంతుల్లో 92 పరుగులు చేయగా, ప్రకాశం బౌలర్ కే.పొశ్య 5 ఓవర్లలో 22 పరుగులిచ్చి రెండు వికెట్లు సాధించింది.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.90
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	152, 161,173
చికెన్ విత్ స్కిన్	294.00
చికెన్ స్కిన్ లెస్	304.00

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె



తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలోని దుగ్గిరాల గోపాలకృష్ణయ్య విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న డాక్టర్ పీసీ సాయిబాబు తదితరులు

దుగ్గిరాల గోపాలకృష్ణయ్య చిరస్మరణీయులు

● డాక్టర్ పీసీ సాయిబాబు

బాపట్ల, జూన్ 2 : చీరాల-పేరాల ఉద్యమం ద్వారా ఈప్రాంతానికి జాతీయ స్థా యిలో గుర్తింపు తెచ్చిన దుగ్గిరాల గోపాలకృష్ణయ్య చిరస్మణీయులని ఫోరం ఫ ర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు అన్నారు. గోపాలకృష్ణయ్య 135వ జయంతి కార్యక్రమాన్ని ఫోరంఫర్‌బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఆదివారం ని ర్వహించారు. తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలోని దుగ్గిరాల విగ్రహానికి పుష్పాంజలి ఘటించి అక్కడ జరిగిన సమావేశంలో సాయిబాబు మాట్లాడుతూ 11 నెలల పాటు చీరాల-పేరాల ప్రజలను ఏకతాటిపై నడిపించిన ఘనత ఆయనకే ద క్కుతుందన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా పనిచే సిన తొలి ఆంధ్రుడు దుగ్గిరాల అన్నారు. జాతీయ స్థాయిలో ఆయన ఆంధ్రుల సత్తా చాటారన్నారు. ఆంధ్రరత్నగా ఖ్యాతికెక్కారన్నారు. ఆయన త్యాగం నిరుప మానమైనదన్నారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య బాపట్ల బోర్డు స్కూల్‌లో విద్యాభ్యా సం చేయటం, బాపట్ల తాలూకా ఆఫీస్‌లో ఉద్యోగం చేయటం మనందరికి గర్వకా రణమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ ఎం.యలమంద, న్యాయవాది బాషా, కర్రి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఫొటో ఎడిటింగ్‌పై వర్క్‌షాపు

బాపట్ల, జూన్ 2 : మండలంలోని ముత్తాయపాలెం గ్రామంలో ఆదివారం ఫొటో ఎడిటింగ్‌పై వర్క్‌షాపు నిర్వహించారు. ప్రముఖ ఫొటోగ్రాఫర్ డాక్టర్ పీవీ ఎస్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి చత్తీస్‌ఘడ్ నుంచి ఫ్యాకల్టీగా వచ్చిన కౌషిల్‌సోనీ హైదరాబాద్ నుంచి వచ్చిన రవేంద్రలు స్థానిక ఫొటోగ్రాఫర్‌లకు అవగాహన కల్పించారు. ఫొటోగ్రఫికి సంబంధించి నూతనంగా వచ్చే సాఫ్ట్‌వేర్‌లు ఎలా ఉపయోగించుకోవాలి, ఫొటోఆల్బమ్ డిజైన్ ఎలా చేసుకోవాలో వివరిస్తూ ఫొటోషాపు ప్రాక్టీస్ చేయించారు. కార్యక్రమం అనంతరం శిక్షణ పొందిన ఫొటోగ్రాఫర్‌లకు సర్టిఫికెట్‌లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల ఫొటోగ్రాఫర్లతోపాటు ఇతరప్రాంతాల ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.



ఫొటో ఎడిటింగ్ వర్క్‌షాపులో మాట్లాడుతున్న ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన కౌషిల్‌సోనీ

శ్రద్ధతో దేనినైనా సాధించవచ్చు : నటరాజు

కర్లపాలెం, జూన్ 2 : విద్యార్థులు గాని, పెద్దవారు గాని ఎవరైనా శ్రద్ధతో పని చేసినట్లైతే తాము అనుకున్నది సాధించటమేకాక అద్భుతాలు చేస్తారని శ్రీరామకృ ష్ణ వివేకానంద భావప్రచార పరిషత్ మధ్య ఆంధ్ర కన్వీనర్ అమీరప నటరాజు అన్నారు. కర్లపాలెం శ్రీరామకృష్ణసేవాసమితిలో గత నెలరోజులు నుంచి జరుగు తున్న ఉచిత యోగా, స్పోకెన్ ఇంగ్లీష్, కరాటే శిక్షణా కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో నటరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు స ర్టిఫికెట్‌లు, జ్ఞాపికలను శ్రీరామకృష్ణసేవాసమితి సభ్యులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామకృష్ణ సేవా సమితి వ్యవస్థాపకులు కాటూరి వెంకటేశ్వర రావు, సమితి అధ్యక్షుడు తిమ్మరాజు వెంకటసుబ్బారావు, ఎ.వెంకటేశ్వర్లు, పెనుమె త్స బాపిరాజు, బుర్ల బుల్లియ్య, తడికమళ్ళ విజయ్‌కుమార్, కార్యదర్శి చందు పి చ్చయ్య, పివి.రెడ్డి, రావి సుభాష్‌రెడ్డి, ఆలపాటి సాంబశివరావు పాల్గొన్నారు.



యోగా మాస్టర్ బొమ్మిశెట్టి బాలాజిని రామకృష్ణ సేవాసమితిలో సన్మానిస్తున్న చిత్రం

డంపింగ్ యార్డులో చెలరేగిన మంటలు

● భయం గుప్పెట్లో పరిసర ప్రాంత ప్రజలు

బాపట్ల,జూన్ 2 : బాపట్ల పురపాలక సంఘానికి సంబంధించిన డంపింగ్ యార్డులో ఆదివారం సాయంత్రం నుంచి మంటలు చెలరేగాయి. పెద్దఎత్తున అగ్నికీలలు ఎగసి పడుతుండటంతో ఎక్కడ ఏ ప్రమాదం జరిగిద్దోనని పరిసర ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గతంలో డంపింగ్ యార్డు వద్ద ఇ ద్దరు వాచ్‌మెన్‌లు ఉండేవారు. ప్రస్తుతం వారిని తొలిగించటం వల్ల పర్యవేక్షణ లోపం ఏర్పడింది. దీనివల్ల అక్కడ ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి. చెత్త తీసుకొచ్చి డంప్ చేసే సిబ్బంది చేశారా లేక వ్యర్థాలు ఏరుకునేవారు చేశారా అనేది స్పష్టత లేదుకాని డంపింగ్ యార్డు మొత్తం మంటలతో చెలరేగిపోవటం వల్ల పక్కనే ఉన్న రాజీవ్‌గాంధీ ఎస్టీకాలనీ, రామకృష్ణపురం, రైలుపేట, క్రిస్టియన్ పేట పరిసర ప్రాంతాలలోని పూరిళ్ళు, పూరిపాకలకు, గడ్డివాములకు మంటలు అంటుకుంటాయని ప్రజలు, రైతులు భయపడుతున్నారు. కాగా ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ బి.శ్రీకాంత్‌ను వివరణ కోరగా ట్యాంకర్లు, ఫైరింజన్‌లు తీ సుకొచ్చి మంటలు అదుపు చేయనున్నట్లు తెలిపారు.



బాపట్ల పురపాలక సంఘ డంపింగ్‌యార్డులో ఎగసిపడుతున్న మంటలు

సముద్రంలో మునిగిపోయిన యువకుడిని కాపాడిన ఈతగాళ్ళు

బాపట్ల,జూన్ 2 : సూర్యలంక సముద్రతీరంలో మునుగుతూ గల్లంతు అవుతున్న యువకుడిని గుర్తిం చిన మెరైన్ ఔట్‌పోస్ట్‌సిబ్బంది గజఈతగాళ్ళ సాయంతో ఒడ్డుకు చేర్చారు. హైదరాబాద్‌కు చెందిన గౌస్ సూర్య లంక సముద్రస్నానానికి ఆదివారం వచ్చాడు. విద్యా ర్థులంతా కలిసి వచ్చినప్పటికి గౌస్ మునిగిపోతున్నట్లు గుర్తించిన గజ ఈతగాళ్ళు రక్షించి ఏరియా వైద్యశాలకు తరలించారు. సముద్రపు నీరు తాగటం వల్ల ఊపిరితి త్తులలోకి చేరకుందని ఏరియా వైద్యశాలలో ప్రథమ చి కిత్స చేసి మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిచారు.



చికిత్స పొందుతున్న యువకుడు

ఆగి ఉన్న బస్సును ఢీకొని వృద్ధుడికి గాయాలు



సంఘటన స్థలంలో పడి ఉన్న వృద్ధుడు

బాపట్ల, జూన్ 2 : పట్టణం లోని పాతబస్టాండ్ కూడలిలో ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును వెను క నుంచి స్కూటీపై వచ్చిన వ్యక్తి ఢీకొట్టటంతో కిందపడి తీవ్రగాయాలయ్యాయి. స్థాని కులు క్షతగాత్రుడిని చికిత్స ని మిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు.

అధ్వానంగా గుడిపూడి-ఈతేరు రోడ్డు

● ప్రమాదాలబారిన పడుతున్న గ్రామస్థులు



ధ్వంసమైన ఈతేరు నుంచి గుడిపూడి వెళ్ళే రోడ్డు

బాపట్ల, జూన్ 2 : ధ్వంసమైన రోడ్లతో వాహనచోదకులు నానా ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. బాపట్ల మండలం ఈతేరు గ్రామం నుంచి గుడిపూడి వెళ్ళే బీటీ రోడ్డు అడుగడుగున గుంతలు ఏర్పడి ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రులు ఆదమరిచి వాహనం నడిపితే ప్రమాదం జరగటం పరిపాటిగా మారింది. దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో రోడ్లు పూర్తి స్థాయి అభివృద్ధికి నోచుకోలేదు. ఛిద్రమైన రోడ్డుకు మరమ్మతులు చేసిన కొద్దిరోజులకే పెద్దఎత్తున గుంతలు పడటం పరిపాటిగా మారింది. అయినప్పటికి అధికారులు పట్టదన్నట్లు వ్యవహరిస్తున్నారు. కర్లపాలెం మండలం నుంచి పొన్నూరు వెళ్ళే ప్రయాణికులు ఈ రోడ్డు నుంచి వెళ్ళటం వల్ల ప్రయాణ దూరం, ఖర్చు తగ్గుతుంది. అదేవిధంగా యాజలి పరిసర ప్రాంతాలకు చెందిన ప్ర జలు కూడా ఈ రోడ్డుపై రాకపోకలు చేస్తుంటారు. దీనికితోడు చుట్టుప క్కల గ్రామాల వారు పొలాలకు వెళ్ళేందుకు ఎంతో ఉపయోగమైన ఈ రోడ్డుపై ఏర్పడిన గుంతలు నానాటికి ఎక్కువ అవుతున్నా పట్టించుకోవ టంలేదనే విమర్శలున్నాయి. రోడ్డు ఎంట్రన్స్‌లో జీబీసీ రోడ్డు పక్కనే కూడా గుంత ఏర్పడింది. ఈవిధంగా అనేకచోట్ల రోడ్డు ధ్వంసమై కనిపి స్తున్నది. దీనిపై అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



గుడిపూడి వెళ్ళే రోడ్డు ఎంట్రన్స్‌లో జీబీసీ రోడ్డు దగ్గర ఏర్పడిన గుంత

శ్రీవీరాంజనేయస్వామికి హనుమన్మహోమంత్ర హోమం

బాపట్ల,జూన్ 2 : పట్టణంలోని చీలురోడ్డు సెంటర్‌లో ఉన్న శ్రీపాం దురంగాస్వామి దేవాలయంలో శ్రీ వీరాంజనేయస్వామి వారికి ఆదివా రం ఉదయం మన్యసూక్తసహిత హనుమన్న హోమంత్ర హోమం, పూర్ణాహుతి, అన్నకూటమహానీరాజనం అత్యంత వైభవంగా జరిగాయి. ఎమ్మెల్యే కోన రఘుపతి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అ నంతరం సామూహిక అన్నసంతర్పణ కార్యక్రమాన్ని విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మూడు వేల మంది భక్తులకు అన్నప్ర సాదం అందజేశారు. శ్రీలలిత త్రిపురసుందరి పీఠం నిర్వాహకులు నె మలికంటి హనుమంతరావు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు మేడూరి వెంకటఅప్పలచార్యులు, రొంపిచర్ల కేశవాచార్యులు నిర్వహించారు. కొల్లిపర వెంకట శివవరప్రసాద్, పంగులూరి కౌండిన్య, గుడూరు సా యివెంకట్, వక్కలగడ్డ బాలాజి, ఆలయ ధర్మకర్త బధిరి నారాయణ, నీరజాదేవి తదితరులు పాల్గొని భక్తులకు వసతులు కల్పించారు.



శ్రీవీరాంజనేయస్వామికి పూజలు నిర్వహిస్తున్న పండితులు, నెమలికంటి హనుమంతరావు తదితరులు

అంగరంగ వైభవంగా ఆంజనేయుని రథోత్సవం

వేమూరు, జూన్ 2 : మండలంలోని జంపని గ్రామంలో ఆదివా రం ఆంజనేయ స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరి గింది. శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న వార్షిక హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఏకాదశి దీక్షతో ని ర్వహిస్తున్న ఉత్సవాలు చివరి రోజు రథోత్సవాన్ని నిర్వహించారు. పె రుమాళ్ళ వెంకట సుబ్బయ్య, పెరుమాళ్ళ రామయ్య, డాక్టర్ అబ్దుల్ క లాం ఆజాద్ దంపతులు రథోత్సవ కర్తలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపించారు. కొలిపాకుల మస్తాన్‌రావు కలవ వెంకట రాధా మధుసూదనరావు పర్యవేక్షణలో జరిగిన ఉత్సవ కైంకర్యంలో తిరుమల, తిరుపతి దేవస్థానాల దాస సాహిత్య ప్రాజెక్టు భజన మండలి సభ్యులు, శ్రీ ఆంజనేయ భక్త సమాజం, ఆంజనేయ యువజన భక్త సమాజాల వారు కోలాట భజనలు చేసి స్వామి వారి భజన కీర్తనలు ఆలపించారు. మేళతాళాలు, బాణాసంచా నడుమ భక్తులు హనుమనామ సంకీర్తన జరిపారు. గ్రామస్థులు వీధి వీధినా సువర్చల సహిత ఆంజనేయ స్వామికి హారతులు ఇచ్చి పానకం, వడపప్పు నివేదింపజేసి భక్తులకు వినియోగించారు.



వీరాంజనేయ స్వామి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

కర్లపాలెంలో 144 సెక్షన్‌లు అమలు

కర్లపాలెం,జూన్ 2 : మండలంలో ఎన్నికల కౌంటింగ్‌కు సంబం ధించి 144వ సెక్షన్ అమలులో ఉందని, ప్రజలందరూ సహకరించాలని సీఐ హజరత్‌బాబు అన్నారు. అన్ని పార్టీల ప్రజలు, కార్యకర్తలు, నా యకులు శాంతియుతంగా ఉండాలని పోలీసువారి నిబంధనలను పాటించాలని సీఐ కోరారు. కర్లపాలెంలో సీఐ హజరత్‌బాబు సిబ్బం దితో కలిసి ఆదివారం సాయంత్రం వాహనాలు తనిఖీ నిర్వహించారు.



కర్లపాలెంలో సిబ్బందితో కలిసి కారును తనిఖీ చేస్తున్న సీఐ హజరత్‌బాబు



అనిరుద్‌కి ఆర్థిక సహాయం అందజేస్తున్న గంగాధర్ తదితరులు

పార్టీ కార్యకర్త కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సహాయం

వేమూరు, జూన్ 2 : మండల పరిధిలోని జంపని గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త కోలాటపు అనిరుధ్ కుటుంబానికి దాత ఆర్థిక సహాయం అందజేశారు. అనిరుధ్ కుమారుడు హర్షిక్ వేడి నీటిలో పడి తీవ్రంగా గాయపడ్డాడు. కొన్ని నెలలుగా విజయవాడలోని ఒక ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో అమృతలూరుకు చెందిన పార్టీ నాయకుడు గొట్టిపాటి గంగాధర్ మిత్ర బృందం, స్వర్ణ నాగభూషణం ఆధ్వర్యంలో లక్ష రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో ధూళిపాళ్ళ అంజనేయ చౌదరి, బోరుగడ్డ ఆనంద్‌బాబు, కన్నెగంటి సురేష్, తదితరులు ఉన్నారు.

తాపీపని కుటుంబ సభ్యులకు...

కర్లపాలెం, జూన్ 2 : కర్లపాలెం పంచాయతీ పరిధిలోని కొత్త ఇస్లాంపేటకు చెందిన తాపీ వర్కర్ షేక్ హసన్ మృతి చెందటంతో వారి కుటుంబ సభ్యులకు తాపీ వర్కర్స్‌యూనియన్ ఆధ్వర్యంలో రూ.4 వేల నగదును ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి షేక్ కరీముల్లా, షేక్ ముస్తఫా, షేక్ ఖాసీం, పఠాన్ యూనెస్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



షేక్ హసన్ కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న షేక్ ముస్తఫా, షేక్ కరీముల్లా

శ్రీబగళాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు

పిట్టలవానిపాలెం, జూన్ 2 : మండలంలోని చందోలు గ్రామంలో ఉన్న శ్రీబగళాముఖి అమ్మవారికి ఆదివారం సందర్భంగా మండల పరి ధిలోని భక్తులు, వివిధప్రాంతాలకు చెందిన భక్తజనం పాల్గొని శ్రీబగళా ముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకొని తమ మొక్కుబ డులను తీర్చుకున్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి జి.నరసింహ మూర్తి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

మానసిక దివ్యాంగుడిపై దాడి

బాపట్ల, జూన్ 2 : పట్టణంలోని పోస్టాఫీస్ దగ్గర టీస్టాల్ సమీ పంలో మానసిక దివ్యాంగుడిపై దాడి చేసి కొట్టి గాయపరిచాడు. ఆదివారం తెల్ల వారుజామున టీ తాగేందుకు రైలు పేటకు చెందిన మానసిక దివ్యాంగుడు ఆ ప్రాంతానికి వచ్చాడు. దారిన పోయే వాహనదారుడిపై రాయి విసిరేశాడన్న నేపంతో ఓ వ్యక్తి దాడిచేసి గాయపరిచాడు. చట్టుపక్కలవారు చెప్పినా వినకుండా గాయపర్చినట్లు తెలిసింది. క్షతగాత్రుడిని ఏరియా వైద్యశాలకు తర లించారు. దీనిపై పలువురు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.



ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న మానసిక దివ్యాంగుడు

మద్యం మత్తులో యువకుడు ఆత్మహత్యాయత్నం

బాపట్ల రూరల్, జూన్ 2 : మద్యం మత్తులో ఆవేశంలో ఓ యువ కుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆదివారం బాపట్ల మండలం రామ్‌నగర్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే రామ్‌నగర్ గ్రామా నికి చెందిన కొక్కిలిగడ్డ స్వామి అనే యువకుడు మద్యం సేవించి సూర్యలంక తీరానికి వెళ్ళాడు. అయితే అక్కడే ఉన్న బంధువులకు, యువకుడికి మధ్య గొడవ ఏర్పడింది. దీంతో మనస్థాపానికి గురై ఆ యువకుడు కత్తితో చేయి, గొంతును కోసుకున్నాడు. దీంతో స్థానికులు వెంటనే బాపట్ల ఏరియా వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు.

అదుపులేని ఆటోలు.. అల్లాడుతున్న ప్రజలు

● పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలని కోరుతున్న ప్రజలు

బాపట్ల, జూన్ 2 : నిత్యం వాహనాల రాక పోకలతో రద్దీగా ఉండే కూడళ్ళల్లో నడిరోడ్డుపై ఆటోలు పెట్టి వదిలేస్తున్నారు. రోడ్డుకు అ డ్డుగా ఆటోలు పెట్టి తీయకపోవటం వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర విఘాతం ఏర్పడుతున్నది. అయినప్పటికి తమకు అడ్డేలే దన్నట్లు ఆటో చోదకులు ఇష్టానుసారంగా రోడ్లపై చక్కెర్లుకొడుతూ రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారు. బాపట్ల రైల్వేస్టేషన్‌రోడ్డు వన్‌వే కావటం వల్ల నిత్యం వాహనాల రాకపోకలు జరుగుతూ ఉంటాయి. వీటికి అడ్డుగా ఆటోలు పెట్టి వాహనచోదకులను, ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. అదేవిధంగా బాపట్ల పాతబస్టాండ్, చీరాల బస్టాండ్, అంబేద్కర్‌సర్కిల్, కొత్తబస్టాండ్ పరిసర ప్రాంతాలలో కూడా ఆటోలు అడ్డగోలుగా నడుపుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయటమేకా కుండా రోడ్లపై పార్కింగ్ చేసి కబుర్లు చెప్పుకుంటూ కనిపిస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఏమాత్రం పాటించకుండా కొందరు, సెల్‌ఫోన్ మాట్లాడుతూ అతివేగంగా ఆటోలు నడుపుతూ మరికొందరు ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. అనేక ప్రమాదాలు చేస్తున్నారు. దీనిపై అధికా రులు చర్యలు తీసుకొని ఆటోలు పార్కింగ్ చేసే ప్రాంతాన్ని ఏర్పాటు చేయటంతోపాటు ట్రాఫిక్‌నిబంధనలు పాటించే విధంగా చేసి ప్రమా దాలు నివారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



బాపట్ల రైల్వేస్టేషన్ వద్ద రోడ్డుపై అడ్డుపెట్టిన ఆటోలు



బాపట్ల పాతబస్టాండ్‌లో రోడ్డుపై పెట్టిన ఆటోలు

భగవద్గీత కంఠస్థ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన మాధవికి సత్కారం

వేమూరు, జూన్ 2 : మైసూరు దత్త పీఠం గణపతి సచ్చిదానంద స్వామిజీ ఇటీవల నిర్వ హించిన ఆల్ ఇండియా భగవద్గీత కంఠస్థ పోటీ లలో మండలంలోని కుచ్చెళ్ళపాడు గ్రామానికి చెందిన తాడికొండ మా ధవి గోల్డ్ మెడల్ సా ధించారు. స్వామిజీ చేతుల మీదుగా గోల్డ్ మెడల్‌తో పాటు ప్రశ్నా పత్రాన్ని అందుకుని మంగళ శాసనాలు పొందారు. జంపని గ్రామంలో నిర్వహి స్తున్న హనుమజ్జయంతి వార్షిక ఉత్సవ కైంకర్యాదులలో వీరాంజనేయ భక్త సమాజం వారు మాధవిని ఆదివారం ఘనంగా సత్కరించారు. నాదెండ్ల సురేష్‌బాబు దివ్య దంపతులు మాధవికి నూతన వస్త్రాలు సమర్పించి వెండి రామ పరివార చిత్రపటాన్ని అందించారు. ఆల్ ఇండియా అర్చక ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ నివాసమూర్తి మాట్లాడుతూ మాధవి దశాబ్ద కాలం నుండి ఆధ్యాత్మిక ప్రచారక ర్తగా వ్యవహరిస్తూ ఎందరినో ధార్మిక మార్గంలోకి నడుపుతోందన్నారు. కార్యక్ర మంలో పెరుమాళ్ళ వెంకట సుబ్బయ్య, కొలిపాకుల మస్తాన్‌రావు, కలవ వెంకట రాధా మధుసూదనరావు, మొవ్వ మల్లికార్జునరావు, తాడికొండ సుధీర్‌బాబు, సోమరవుతూ బ్రహ్మం, తిరుమల తిరుపతి దేవస్థానాల దాస సాహిత్యా ప్రా జెక్టు భజన సంఘాల వారు తదితరులు పాల్గొన్నారు.



మాధవిని సత్కారిస్తున్న ఆంజనేయ భక్త సమాజం సభ్యులు

టీడీపీ నాయకుడు కొల్లి శివప్రసాద్‌రెడ్డి మృతి

చుండూరు, జూన్ 2 : చినపరిమికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నా యకుడు కొల్లి శివప్రసాద్‌రెడ్డి (66) శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెం దాడు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఆదివారం చినపరిమిలోని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహంపై పూలమాల లు ఉంచి నివాళులర్పించారు. శివప్రసాద్‌రెడ్డి మొదటి నుంచి రైతాంగ సమస్య లపై వెంటనే స్పందించేవాడని, కార్యకర్తలకు అండగా నిలిచి గ్రామాల్లో పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. అలాంటి వ్యక్తి మృతి బాధాకరమని ఆనందబాబు పేర్కొన్నారు. టీడీపీ బాపట్ల పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షుడు తమ్మా శివా రెడ్డి, మన్నే వెంకటేశ్వరరావు, అయ్యప్పరెడ్డి, సూర్యనారాయణ ఉన్నారు.



నివాళులర్పిస్తున్న నక్కా ఆనందబాబు తదితరులు

టీడీపీ సీనియర్ కార్యకర్త సుధాకర్‌కు ఘన నివాళి

భట్టిప్రోలు, జూన్ 2 : మండలంలోని పెదపులివర్రు పంచాయతీ శివారు జిలుగు వారిపాలెం గ్రామానికి చెందిన నిమ్మగడ్డ సుధాకర్‌కు టీడీపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. తెలుగు దేశం పార్టీ సీనియర్ కార్యకర్త నిమ్మగడ్డ సుధాకర్ ఆకస్మికంగా మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య ఆదివారం ఆయన మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూ తిని తెలియజేశారు. సీని యర్ కార్యకర్త సుధాకర్ మృతి పార్టీకి తీరనిలోటని కార్యకర్తల కుటుంబాలకు టీడీపీ అండగా ఉంటుందని మృతుని కుటుంబ సభ్యులకు ముమ్మనేని హామీని చ్చారు. పార్టీకి సేవ చేసిన కార్యకర్తలను ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్ర మంలో పెదపులివర్రు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సుధాకర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ముమ్మనేని వెంకట సుబ్బయ్య

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ

వేమూరు, జూన్ 2 : మండలంలోని కుచ్చెళ్ళపాడు గ్రామంలో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ, 17వ వార్షికోత్సవం జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి ఆంధ్ర యూనివ ర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ బోరుగడ్డ సుబ్బయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ వార్షికోత్సవం జరుపుకో వడం ఆనందాయకమని సరిగ్గా ఇదే రోజు 100 సంవత్సరాల క్రితం కొలంబియా యూనివర్శిటీ నుంచి మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ డిగ్రీని అంబేద్కర్ పొందారన్నారు. అంబేద్కర్ విగ్రహ నిర్మాణం కోసం కృషి చేసిన వాసిమల్ల వెంకటరత్నం, పెరి కల సువర్ణ సుందరరావు, నేరుగా రత్న రాజులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ యూత్ ప్రధాన కార్యదర్శి సునీల్, శాంతి, నిరీక్షణ రాజు, వేణు, వర్ధన్‌బాబు, రవిచంద్ర, సతీష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నివాళులు అర్పిస్తున్న ప్రొఫెసర్ సుబ్బయ్య

ప్రపంచ వాతావరణ పరిరక్షణ దినోత్సవం

వేమూరు, జూన్ 2 : కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని కుచ్చెళ్ళ పాడు గ్రామంలో ఆదివారం ప్రపంచ వాతావరణ పరిరక్షణ దిన వారోత్సవాలు నిర్వహించారు. సర్పంచ్ గాజులు వెంకట సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమా నికి రాష్ట్ర బయోడైవర్సిటీ బోర్డు మెంబర్ సెక్రటరీ వీఏ కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా విచ్చేసి గ్రామంలో పలు ప్రాంతాలలో మొక్కలు నాటారు. ప్రపంచ వాతావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పిం చేందుకు ర్యాలీ నిర్వహించి సదస్సును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమ్యూనిటీ ఛైర్‌పర్సన్ గాజుల ఉమాదేవి, హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు శ్రీనివాసరావు, పవన్‌కుమార్, టీవీఆర్ రాఘవయ్య, టి.నగరాజకుమారి, వై.నాగరాజు, వీరలక్ష్మి, షేక్ గాలిబ్‌రామ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న కృష్ణమూర్తి

అందరి దృష్టి చీరాల పైనే..!

» ఇక్కడి తీర్పు విలక్షణం

» రేపు బహిర్గతం కానున్న ఫలితాలు

చీరాల, జూన్ 2 : చీరాల ఓటరు తీర్పు విలక్షణం. గత ఎన్నికల ఫలితాలు అందుకు నిదర్శనం. తాజాగా గత నెల 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేసిన పార్టీల అభ్యర్థుల నేపథ్యం మరో కారణం. 15 మంది ఎన్నికల బరిలో నిలిచినప్పటికీ టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్ పార్టీ మధ్య ప్రధాన పోటీ ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావించారు. పోలింగ్ అనంతరం టీడీపీ, వైసీపీ మధ్య ప్రధాన పోటీ నడిచిందని పోలింగ్ సరళిని బట్టి రాజకీయ వర్గాలు ఒక అంచనాకు వచ్చాయి. ఇదిలావుంటే ప్రకాశం, బాపట్ల జిల్లాలతో పాటు ఇటు ఆంధ్రా అటు తెలంగాణలోని పలు జిల్లాల్లో చీరాల నియోజవకర్గ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఆయా ప్రాంతాల రాజకీయ వర్గాలలో జోరుగా చర్చసాగుతోంది. టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్ పార్టీల తరపున పోటీచేసిన అభ్యర్థ నేపథ్యం అందుకు కారణం.

చీరాల నియోజకవర్గంలో మొత్తం 2,02,711 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 1,70,500 ఓట్లు పోలయ్యాయి. (సాధారణ పోలింగ్, పోస్టల్ బ్యాలెట్లు, హోస్ బ్యాలెట్లు కలిపి). గతంతో పోలిస్తే పోలింగ్ శాతం పెరిగింది. టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య, వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ బరిలో నిలిచారు. వీరి రాజకీయ నేపథ్యం విలక్షణం. దీంతో ప్రస్తుతం చీరాల నియోజవకర్గ ఎన్నికల ఫలితాలపై అందిరి దృష్టి కేంద్రీకృతమైంది.



గతంలో జరిగిన ఎన్నికల్లో..

2009 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన ఆమంచి కృష్ణమోహన్‌కు 56,600 ఓట్లు పోలయ్యాయి. 2014 ఎన్నికలో ఆమంచి స్వతంత్ర అభ్యర్థిగా (నవోదయం పార్టీ) బరిలో నిలిచారు. టీడీపీ తరపున పోతుల సునీత, వైసీపీ తరపున యడం బాలాజీ పోటీలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆమంచికి 57,544 పోలయ్యాయి. ఆ ఎన్నికలలో టీడీపీకి 47,209 ఓట్లు, వైసీపీకి 40,995 ఓట్లు పోలయ్యాయి. తరువాత ఆమంచి టీడీపీలో చేరారు. తరువాత 2019 ఎన్నికలకు కొద్ది రోజుల ముందు ఆమంచి వైసీపీలో చేరారు. ఈ క్రమంలో కరణం బలరాంను టీడీపీ అభ్యర్థిగా బరిలో నిలిపారు. 2019 ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీచేసిన కరణంకు 83,163 ఓట్లు పోలయ్యాయి. వైసీపీ తరపున పోటీచేసిన ఆమంచి కృష్ణమోహన్‌కు 65,251 ఓట్లు పోలయ్యాయి. టీడీపీకి సుమారు 18వేల మెజార్టీ వచ్చింది. తరువాత జరిగిన పరిణామాల నేపథ్యంలో బలరాం వైసీపీకి మద్దతు తెలిపారు. ఆక్రమంలో టీడీపీ అధిష్టానం తొలుత యడం బాలాజీని, తరువాత మద్దులూరి మాలకొండయ్యను టీడీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించింది. ఆ తరువాత నెల కొన్న పరిణామాల్లో బలరాం తనయుడు వెంకటేష్ వైసీపీ అభ్యర్థిగా, టీడీపీ అభ్యర్థిగా కొండయ్య, కాంగ్రెస్ అభ్యర్థిగా ఆమంచి బరిలో నిలిచారు.

చీరాలపై అంత ఆసక్తి ఎందుకు?

చీరాల నియోజవర్గంలో టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన కొండయ్య, వెంకటేష్, కృష్ణమోహన్ రాజకీయ నేపథ్యం విలక్షం. వారి ముగ్గురికీ చీరాలతో పాటు ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఇతర నియోజకర్గాల్లోను అనుబంధం ఉంది. గత రెండు పర్యాయాలు సార్వత్రిక ఎన్నికల తరువాత జరిగిన పరిణామాల క్రమంలో చీరాల రాజకీయం ఎప్పటికప్పుడు రసకందాయంగానే కొనసాగుతోంది. స్థానికంగా కొనసాగిన రాజకీయ మార్పులు, చేర్పులు, వర్గపోరు అందుకు కారణం.

ఫలితం మిశ్రమమా.. సంపూర్ణమా..?

2014, 2019 ఎన్నికల్లో స్థానికంగా గెలిచిన అభ్యర్థులు తరువాత రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి మద్దతు తెలిపారు. దీంతో నియోజకవర్గంలో ఆయా పార్టీలకన్నా తటస్థుల సంఖ్య పెరిగింది. తాము ఓటు వేసిన అభ్యర్థులు గెలిచిన తర్వాత వేరే పార్టీలకు మద్దతు తెలపడంతో వారితో ప్రయాణం చేసిన వారికన్నా తటస్థులుగా నిలిచినవారి సంఖ్య ఎక్కువగా ఉంది. దీంతో పాటు మహిళల పోలింగ్ శాతం పెరిగింది. ఈ ఇద్దరిపైనే అభ్యర్థుల గెలుపు, ఓటములు ఆధారపడినట్లు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఎగ్జిట్‌పోల్స్ టీడీపీ కూటమి అధికారంలోకి వస్తుందని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టీడీపీ అభ్యర్థి కొండయ్య గెలుపొంది, అటు రాష్ట్రంలోను, ఇటు నియోజకర్గంలోను ఒకే గొడుగు కింద ప్రభుత్వం సాగుతుందా... లేదంటే గత రెండు ఎన్నికల్లో మాదిరిగా రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పరిచే పార్టీ కాకుండా వైసీపీ అభ్యర్థి వెంకటేష్ గెలుపొంది గత రెండు పర్యాయాల ఎన్నికల్లో నెలకొన్న మిశ్రమ ఫలితం, అస్థిరత్వం కొనసాగుతుందో వేచిచూడాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఈ క్రమంలో తాజాగా చీరాల ఫలితాలపై పలు ప్రాంతాల్లో బెట్టింగ్‌లు పెరిగాయి.

కూటమి ఎంపీ అభ్యర్థికి భారీ మెజార్టీ

చీరాల నియోజకవర్గంలో టీడీపీ కూటమి ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌కు భారీ మెజార్టీ రానుందని పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. జరిగిన క్రాస్ ఓటింగ్ అందుకు కారణంగా వారు వివరిస్తున్నారు. మొత్తమ్మీద ఈవీఎంలలో నిక్షిప్తమైన ఆయా పార్టీల అభ్యర్థుల భవిత్యం, గెలుపు, ఓటములు రేపు బహిర్గతం కానున్నాయి. దీంతో ఉత్కంఠకు తెరపడనుంది.



మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య, రఘురామకృష్ణమరాజు, కామినేనితో బలరాం

ప్రముఖుల కలయిక

చీరాల, జూన్ 2 : పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు నియోజవకర్గ మాజీ ఎమ్మెల్యే పెండ్యాల వెంకటకృష్ణారెడ్డి ఇటీవల మృతి చెందారు. ఆయన దశదిన కార్యక్రమం సందర్భంగా పలువురు ప్రముఖులు వెళ్లారు. ముందుగా వెంకటకృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు, రఘురామకృష్ణమరాజు, కామినేని శ్రీనివాసరావు, కరణం బలరామకృష్ణమూర్తి మధ్య మాటామంతీ జరిగింది.

బల్లికురవలో పిడుగులతో భారీ వర్షం

బల్లికురవ, జూన్ 2 : గత వారం రోజుల నుంచి వడగాలులు ఎండలు ఉక్కపోతతో విలవిలలాడుతున్న ప్రజలకు కొంత ఉపశమనం లభించింది. ఆదివారం ఉదయం 5 గంటల నుంచి గంటపాటు పిడుగులతో కూడా భారీ వర్షం పడడంతో వాతావరణంలో మార్పులు వచ్చాయి. ఎండలు తగ్గుముఖం పట్టడంతో ప్రజలు ఊపిరి పిల్చుకున్నారు. రుతుపవనాలు సకాలంలో రావడంతో వర్షాలు ప్రారంభమయ్యాయని ప్రజలు అంటున్నారు. ఉరుములు మెరుపులు పిడుగులు భారీ శబ్దంతో రావడంతో గృహాలలో నిద్రపోతున్న ప్రజలు ఒకింత భయాందోళన చెందారు. దగ్గరలోనే పిడుగులు పడిన్నట్లు శబ్దం వచ్చినట్లు తెలిపారు. గంగమ్మ దేవాలయం సమీపంలో చెట్టుపై పిడుగు పడిందని ప్రజలు తెలిపారు. మరో వర్షం పడితే భూమిలో తేమ శాతం పెరిగి వాతావరణం చల్లబడుతుందని ప్రజలు తెలిపారు.

ఆంధ్రరత్న ఆశయాలను కొనసాగిస్తాం

వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు సుబ్బరామయ్య

చీరాల, జూన్ 2 : ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఆశయాలను కొనసాగిస్తామని వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు సర్విశెట్టి సుబ్బరామయ్య అన్నారు. దుగ్గిరాల జయంతి సందర్భంగా దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పార్కులోని గోపాలకృష్ణయ్య విగ్రహానికి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఆయన అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు సుబ్బరామయ్య మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో ఖ్యాతిపొందిన చీరాల, పేరాల ఉద్యమ సారధి, రామదండు రూపశిల్పి దుగ్గిరాలని కొనియాడారు. ఆయనను నేటి తరం నేతలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ముప్పల శివప్రసాదరావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కోట వెంకటేశ్వరరెడ్డి, జి.హరిప్రసాద్, ఎస్.సుధీర్ పాల్గొన్నారు.



దుగ్గిరాల విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వివేకానంద సేవా సమితి ప్రతినిధులు

కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన చర్యలు

» గ్రామాలపై నిఘా

» అభ్యర్థులు నియమ నిబంధనలు పాటించాలి

» చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్



చీరాలలో మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న పోలీసులు..బల్లికురవలో మాట్లాడుతున్న సీఐ

చీరాలటౌన్, జూన్ 2 : ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్ సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం పోటీ చేసిన అభ్యర్థులకు నియమ నిబంధనలను వివరిస్తూ నోటీసులు అందజేశారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ 144 అమలులో ఉన్నట్లు గుర్తు చేశారు. కార్యకర్తలతో సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. విజయోత్సవ లేదా ఇతర ర్యాలీలు నిర్వహించరాదన్నారు. టపాసులకు అనుమతులు లేవన్నారు. ప్రత్యర్థులను, లేదా ఏదైనా రాజకీయ పార్టీలనుద్దేసించి ప్రేరేపిత వ్యాఖ్యలు చేయరాదని సూచించారు. అభ్యర్థుల నివాస ప్రదేశాల్లో అధిక సంఖ్యలో గుమిగూడడం, మారణాయుధాలు ఉంచడం చట్టవ్యతిరేకమని డీఎస్పీ తెలిపారు.

అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం

చీరాల రూరల్ పరిధిలోని అసాంఘిక శక్తులపై పోలీసులు ఉక్కుపాదం మోపినట్లు రూరల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ తెలిపారు. ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో రూరల్ పరిధిలోని వాడరేవు, గవినివారిపాలెం, దేవినూతల, రామాపురం తదితర ప్రాంతాల్లో పోలీస్ మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నియోజకవర్గంలో రెండు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఉంచినట్లు వివరించారు. ఏదైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై మర్రి శివకుమార్, ప్రత్యేక పోలీసు బృందాలు పాల్గొన్నారు.

బల్లికురవలో..

బల్లికురవ : కౌంటింగ్ సందర్భంగా అన్ని గ్రామాలలో దుకాణాల మూసి వేయాలని, నలుగురు ఒక చోట గుమికూడి ఉండరాదని సంతమాగులూరు సర్కిల్ సీఐ నరసింహారావు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం బల్లికురవ నాలుగు రోడ్ల కూడలిలో పలు గ్రామాల ప్రజలు, దుకాణ యజమానులతో ఆయన సమావేశం నిర్వహించారు. అభ్యర్థుల గెలుపు ఓటమిలపై పెద్ద ఎత్తున బెట్టింగులు పెట్టిన్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఎవరూ బెట్టింగ్‌లు పెట్టవదన్నారు. కౌంటింగ్ అనంతరం విజయోత్సవ ర్యాలీలు నిషేధమన్నారు. ఎన్నికల నిబంధనలు, పోలీసుల సూచనల మేరకు ప్రజలు, ఆయా పార్టీల నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు. అనంతరం ప్యాక్షన్ గ్రామం వేమవరం గ్రామంలో పోలీస్ కవాతు నిర్వహించి, ఎస్టీ కాలనీలో ప్రతి ఇంట్లో తనిఖీలు చేపట్టారు. కార్యక్రమంలో బల్లికురవ, సంతమాగులూరు ఎస్ఐలు రవిశంకర్‌రెడ్డి, సురేష్, ఎఎస్ఐ బాలకృష్ణ పాల్గొన్నారు.

దుకాణాలను మూసేయండి

పంగులూరు : ఎన్నికల ఫలితాల లెక్కింపు సందర్భంగా గ్రామాలలో శాంతిభద్రతల పరిరక్షణకు దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేయాలని ఎస్ఐ కేకే తిరుపతిరావు సూచించారు. ఆదివారం పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించిన ఎస్ఐ కౌంటింగ్ సందర్భంగా చేపడుతున్న చర్యలను వివరించారు. మూడవ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి 5వ తేదీ రాత్రి 12 గంటల వరకు పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా గ్రామాలలోని కిరాణాషాపులు, బడ్డీకొట్లు, టీ దుకాణాలతో పాటు హోటళ్ళు, రెస్టారెంట్లను మూసివేసి సహకరించాలని ఎస్ఐ కోరారు. ఎన్నికల ఫలితాలు వెలువడే సందర్భంగా ప్రజలెవరూ గుంపులుగా గుమికూడరాదని, ర్యాలీలు నిర్వహించడం, బాణసంచా కాల్చడం చేయరాదని కోరారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టింగ్‌లు పెట్టడంపై నిషేధం ఉందన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

గొడవలకు పాల్పడితే చర్యలు తప్పవు

మార్టూరు : ఎన్నికల లెక్కింపు జరుగుతున్న సందర్భంగా గ్రామాలలో ఎవరైనా ఏ పార్టీవారైనా గొడవలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని సీఐ రాజశేఖర్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఓట్ల లెక్కింపు జరగనున్న దృష్ట్యా మండలంలోని గ్రామాలలో శాంతియుతమైన వాతావరణానికి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఆదివారం రాత్రి రాజుపాలెం గ్రామంలో సీఐ గ్రామస్థులతో మాట్లాడారు. అనంతరం మార్టూరులో విలేకరులతో మాట్లాడుతూ లెక్కింపు రోజున కోనంకి గ్రామంలో జరిగిన గొడవను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో పోలీస్ పికెట్‌ను కొనసాగిస్తున్నామన్నారు. ద్రోణాదుల, ఇసుకదర్శి, కోనంకి, నాగరాజుపల్లిరాజుపాలెం గ్రామాలలో పోలీస్ పర్యవేక్షణకొనసాగుతున్నదన్నారు. బుధవారం కూడా గ్రామాలలో ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. మార్టూరులోని లాడ్జిలలో కొత్తవారికి గదులను అద్దెకు ఇవ్వవద్దని లాడ్జి యజమానులకు నోటీసులను ఇచ్చామన్నారు.పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు

పర్చూరు, జూన్ 2 : శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తప్పవని మార్టూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్. శీతారామయ్య హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 144 సెక్షన్ అమల్లో ఉందని ప్రజలు ఎవరూ నిబంధనలు అతిక్రమించవద్దని ఆదివారం ప్రకటనలో తెలిపారు. శాంతియుతంగా కౌంటింగ్ జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ప్రతిభావంతులకు బహుమతులు

మేదరమెట్ల , జూన్ 2 : కంప్యూటర్ విద్యలో వేసవి శిక్షణను కిరణ్ జ్యోతి స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు కిరణ్ జ్యోతి ఫౌండేషన్ పరీక్షలు నిర్వహించినట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు కందెపు రాజశేఖర్ తెలిపారు. 12 సంవత్సరాలు పైబడిన విద్యార్థులలో ఏ బాలాజీ బద్రీనాథ్, కే కావ్య ద్వితీయ, కే సృజన తృతీయ బహుమతిని సాధించినట్లు తెలిపారు. 12 ఏళ్ల లోపు విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో ప్రథమ బహుమతిని సీహెచ్ హాసిని, ద్వితీయ బహుమతికి బేబీ హాసిని, తృతీయ బహుమతిని నివేదిక సాధించినట్లు తెలిపారు. దివంగత పాతూరి పోతురాజు స్మారక స్కాలర్‌షిప్‌ను బీఎస్సీ సెకెండియర్ చదువుతున్న జంపు హర్షితకు రూ.20వేలను అందించారు. హర్షిత ఎమ్మెస్సీ పూర్తి చేసేవరకు స్కాలర్‌షిప్‌ను అందిస్తామని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఊటుకూరి ప్రసాద్‌రావు, మద్ది లక్ష్మయ్య కంపెనీ హెచ్ ఆర్ హెడ్ బాబురావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతిభ ఉన్న పేద విద్యార్థులందరికీ ఉన్నత విద్యను పూర్తి చేయడనికి అవసరమైన ఆర్థిక సాయాన్ని అందించడానికి కిరణ్ జ్యోతి రీసెర్చ్ ఫౌండేషన్ ముందుంటుందని తెలిపారు.



విద్యార్థినికి స్కాలర్‌షిప్‌ను అందజేస్తున్న ఊటుకూరి



నేలపై నిద్రిస్తున్న వృద్ధురాలికి తోడుగా ఉన్న కుక్క

శునక విశ్వాసం

» యజమానితో పాటే నేలపై నిద్ర

» కొన్నాళ్లుగా వృద్ధురాలిని అంటిపెట్టుకొని ఉంటున్న కుక్క

మార్టూరు, జూన్ 2 : పై ఫొటోలో మూడు చక్రాల సైకిల్ దాని పక్కనే నేలపై నిద్రిస్తున్న వృద్ధురాలు, ఆమెకు దగ్గరలోనే నిద్రిస్తున్న శునకం. అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ సన్నివేశం ఆదివారం మధ్యాహ్నం మండలంలోని ఇసుకదర్శి అండర్ పాస్‌లో కనిపించింది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని ఇసుకదర్శి గ్రామానికి చెందిన ఉన్నత సామాజికవర్గానికి చెందిన వృద్ధురాలి రుక్కమ్మకు కుటుంబ సభ్యులెవరూ లేరు. పైగా ఆమె మానసికస్థితి సరిగాలేదని, ఆర్థిక పరిస్థితి కూడా బాగులేదని గ్రామస్థులు చెప్తున్నారు. దివ్యాంగురాలు కాకపోయినప్పటికీ నడవడానికి కాళ్లు సక్రమంగా సహకరించక పాత మూడు చక్రాల సైకిల్‌పై జొన్నతాళి, మార్టూరు సెంటర్‌కు అడపాదడపా వస్తుంటుంది. ఎవరైనా త్రుణమో ఫణమో ఇస్తే తీసుకుంటుంది. తనవద్ద ఉన్న శునకానికి కూడా కొంత ఆహారం పెడుతుంది. దీంతో విశ్వాసం పెంచుకున్న శునకం ఆమెతోపాటు తిరుగుతూ ఆమెకు రక్షణగా ఉంటోంది. మూడు చక్రాల సైకిల్‌పై వెళ్తున్నప్పుడు కుక్కను కూడా సైకిల్‌కు గొలుసుతో కట్టేసి ఉండడంతో ఆమెతోపాటు తిరుగుతుంటుంది. ఆదివారం ఇసుకదర్శి గ్రామం నుంచి బయటకు వచ్చినపుడు ఎండ వేడిమిని తట్టుకోలేక ఆ వృద్ధురాలు అండర్ పాస్‌లోనే నేలపై నిద్రపోతుండగా శునకం కూడా అక్కడే ఆమెతో నిద్రపోతున్న దృశ్యం అందరినీ ఆశ్చర్యపరిచింది. మూగజీవి శునకానికి ఉన్న విశ్వాసం.. మనుషులకు లేదేంటి అని జనాలు అనుకుంటూ వెళ్లడం విశేషం.

భక్తిశ్రద్ధలతో నాగవరపమ్మ అమ్మవారి కొలుపులు

చినగంజాం, జూన్ 2 : మండలంలోని కడవకుదురు గ్రామంలో నాగవరపమ్మ అమ్మవారి కొలుపులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని నక్కల వంశీకుల ఇలవేల్పు నాగవరపమ్మ అమ్మవారి కొలుపులను మే 31వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు దేవర పెద్ద నక్కల పెదముత్తయ్య తెలిపారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక్కసారి నక్కల వంశీకులు అమ్మవారి కొలుపులు నిర్వహించడం అనవాయితీగా వస్తుందని తెలిపారు. కొలుపులు ముగింపు రోజైన ఆదివారం సాయంత్రం అమ్మవారికి పొట్టేళ్ల, అగుమంచి బాణం, రాత్రి కి పట్టాలెక్కుట తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులు పొంగళ్ల నెత్తన పెట్టుకొని మంగళవాయిద్యాలు, కనకతప్పెట్లతో ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకొని వెళ్లి అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. నక్కల వెంకటనారాయణ, నక్కల కృష్ణ, వెంకయ్య, పాపయ్య, నక్కల శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఊరేగింపుగా పొంగళ్లు తీసుకెళ్తున్న భక్తులు



శ్రీ అభయాంజనేయస్వామి

నేడు శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

పర్చూరు, జూన్ 2: పర్చూరులోని వైజంక్షన్‌లో ఏర్పాటు చేసిన 92 అడుగుల శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ఆలయ ప్ర థమ వార్షిక మహోత్సవం సోమవారం నిర్వహించనున్నారు. అందుకోసం భారీ ఏర్పాట్లను ఆలయ కమిటీ వారు శరవేగంగా చేస్తున్నారు. వార్షిక వేడుకల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయనున్నారు. ఉదయం 7గంటల నుంచి పూజా కార్యక్రమాలు నిర్వహించనునట్లు కమిటీ ప్రతినిదులు తెలిపారు. కార్యక్రమం అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ ప్రతినిధులు కోరారు.



బాపనయ్యచౌదరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గొట్టిపాటి

గొట్టిపాటి పరామర్శ

పంగులూరు, జూన్ 2 : మండలంలోని కొండమంజులూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన చింతల బాపనయ్యచౌదరి కుటుంబ సభ్యులను టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం పరామర్శించారు. చింతల బాపనయ్య చౌదరి చిత్రపటం వద్ద నివాళులర్పించిన గొట్టిపాటి ఆయన మృతికి కారణాలను తెలుసుకున్నారు. రవికుమార్ వెంట నాయకులు చింతల సహదేవుడు, బత్తుల వెంకటరావు పాల్గొన్నారు.

మేదరమెట్లలో..

మేదరమెట్ల : ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న వారిని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. ఆదివారం మేదరమెట్ల ఎస్టీ కాలనీకి చెందిన తెలుగుదేశం కార్యకర్త చేవూరి తిరుపతిరావు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న తిరుపతిరావును రవికుమార్ పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడిన తెలుగుదేశం నాయకులు సింగయ్య మనుమడును పరామర్శించి ప్రమాదానికి కారణాలు అడిగి తెలుసున్నారు. అయన వెంట మేదరమెట్ల శ్రీనివాసరావు, బొల్లేపల్లి సుబ్బారావు, సింగమనేని వాసు, మన్నె ప్రసాద్, గ్రామపార్టీ అధ్యక్షుడు శేషయ్య వడ్లమూడి సురేంద్ర, బ్రమ్మయ్య, రాజేష్ పాల్గొన్నారు.

ఇంకొల్లులో నేత్రదానం

ఇంకొల్లు, జూన్ 2 : ఇంకొల్లులో ఆదివారం నేత్రదానం జరిగింది. గ్రామానికి చెందిన కూరపాటి సీతారావమ్మ(86) మృతి చెందగా, రోటరీ అవయవదాన కమిటీ ఆధ్వర్యంలో గుంటూరు శంకర్ కంటి వైద్యశాల వైద్యులు చైతన్య, అనిత సీతారావమ్మ నుంచి నేత్రాలను సేకరించారు. నేత్రదానానికి సహకరించిన కుటుంబ సభ్యులు రమాదేవి, శ్రీనివాసరాజు, సతీష్‌కుమార్, అనిల్‌కుమార్‌ను అవయవదాన కమిటీ సభ్యులు సోమేపల్లి రామ్మోహనరావు, జెట్టి స్వామి, రోటరీ అధ్యక్షుడు కరి కమలేశ్వరరావు అభినందించారు.

విద్యుత్ శాఖ ప్రైవేటీకరణకు బీజేపీ కుట్ర

రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య



మాట్లాడుతున్న రైతు సంఘ నాయకుడు కృష్ణయ్య

ఇంకొల్లు, జూన్ 2 : దేశవ్యాప్తంగా వివిధ రూపాలలో రూ.70 లక్షల కోట్ల ఆస్తులున్న విద్యుత్ శాఖను రూ.7లక్షల కోట్ల అప్పుల సాకు చూపి ప్రైవేటీకరించేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నిందని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేలి కృష్ణయ్య అన్నారు. గంగవరంలో ఆదివారం నిర్వహించిన రైతుసంఘ సమావేశంలో రైతు సమస్యలపై అయన మాట్లాడారు. అంధ్రప్రదేశ్‌ఓల అధికార వైసీపీ స్మార్ట్ మీటర్లను పెట్టేందుకు రంగం సిద్ధం చేసిందన్నారు. రైతులంతా అప్రమత్తంగా ఉండి తిప్పికొట్టాలన్నారు. దేశవ్యాప్తంగా రైతు రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు సంఘం బాపట్ల జిల్లా నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డివైడర్‌పైకి కారు.. తప్పిన ప్రమాదం

మార్టూరు, జూన్ 2 : జాతీయ రహదారిపై గుంటూరు వైపు వెళుతున్న కారు ముందు టైరు వీల్ విరిగిపోవడంతో అదుపు తప్పి డివైడర్ పైకి దూసుకుపోయింది. ఈ సంఘటన ఆదివారం మధ్యాహ్నం డేగరమూడి సర్వీసు రోడ్డులో ఉన్న పెట్రోలు బంకు ఎదురుగా హైవేపై జరిగింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న వ్యక్తులకు ఎలాంటి గాయాలు కాలేదు. అందిన సమాచారం మేరకు.. కడప నుంచి విజయవాడ వైపు వెళుతున్న కారు ముందు భాగంలో ఎడమ వైపు టైరువీల్ విరిగిపోయింది. దాంతో కారు వేగం కంట్రోలు కాక రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌పైకి కారు దూసుకుపోవడమే కాకుండా మరలా కారు ఒంగోలు వైపు డివైడర్‌పైకి ఎక్కింది. ఈ కారులో ఒక వ్యక్తితో పాటు మహిళ, రెండేళ్ల అమ్మాయి ఉన్నారు. వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. సమాచారం అందుకున్న హైవే మొబైల్ టీం సంఘటనా స్థలానికి వచ్చి ఎక్స్‌కవేటర్ సాయంతో కారును సరిచేశారు.



డివైడర్‌పైకి ఎక్కిన కారు

వెంకయ్య ఆశ్రమంలో అన్నదానం



అన్నదానం ఏర్పాటు చేసిన దాతలు

మార్టూరు, జూన్ 2 : రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు జాష్టి సాంబశివరావు ఆదివారం కొణిదెన రోడ్, విజయ్‌నగర్ కాలనీలో ఉన్న వెంకయ్య ఆశ్రమంలో వృద్ధులకు, పేదలకు అన్నదానం ఏర్పాటు చేశారు. వృద్ధ మహిళలకు నూతన వస్త్రాలను అందజేశారు. కార్యక్రమంలో రోటరీ సభ్యులు రావి అంకమ్మచౌదరి, శ్రీనివాసరావు, కొర్రపాటికాజారావు తాళ్లూరి సాంబశివరావు, ఇంటూరి ఆంజనేయులు, కొర్రపాటి వేణు, మాదాల సాంబశివరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

డీఎస్పీ డ్రైవర్ దాడిలో వ్యక్తికి గాయాలు

రామాపురం(చీరాలటౌన్), జూన్ 2 : చీరాల డీఎస్పీ డ్రైవర్, మరొకరు దాడి చేసి గాయపరచిన ఘటనలో బాధితుడు చీరాల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. చీరాల బాలాజీ థియేటర్ సమీపానికి చెందిన మించాల శ్రీనివాసరావు ఇటీవల వాడరేవు - రామాపురం రోడ్డులో ఓ స్థలాన్ని కొనుగోలు చేశారు. ఈక్రమంలో ఆ స్థలాన్ని ఆదివారం సాయంత్రం చదును చేస్తుండగా ప్రస్తుతం డీఎస్పీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ బట్టు రామకృష్ణ, కారంచేడుకు చెందిన కొనికి శ్రీనివాసరావు ఈ స్థలం తమదంటూ శ్రీనివాసరావుతో వాదనకు దిగారు. ఈ నేపథ్యంలో కాళ్లతో, చేతులతో దాడి చేశారు. దీంతో స్థానికుల సహాయంతో బాధితుడు చీరాల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. అవుట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేశారు.

అసభ్య ప్రవర్తనపై కేసు

కారంచేడు(పర్చూరు), జూన్ 2: మహిళ పట్ల అసభ్యంగా వ్యవహరించిన వ్యక్తిపై ఆదివారం కారంచేడు పోలీసు స్టేషన్‌లో కేసునమోదైంది. కారంచేడు గ్రామానికి చెందిన ఓ మహిళ తప్పి పోయిన గెదెను వెతుకుతున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన వ్యక్తి తనపై అసభ్యంగా ప్రవర్తించినట్లు బాధితురాలు కారంచేడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు.